RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 12 | సంచిక : 264 | ఆదిలాబాద్ | గురువారం, మార్చి 13, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## ఇది మీకు కేవలం ఉద్యోగం మాత్రమే కాదు

# ఇది ఒక భావోద్వేగం

- తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైంది
- గత ప్రభుత్వం వారి విషయంలో చిత్తశుద్ధి చూపలేదు
- ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ :**

ప్రభుత్వ ఉద్యోగులది కేవలం ఉద్యోగం మాత్రమే కాదనీ, అది ఒక భావోద్వేగమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైందని ఆయన తెలిపారు. అయితే గత బీఆర్ ఎస్ ప్రభుత్వం వారి విషయంలో చిత్తశుద్ధి చూపలేదని విమర్శించారు. అందుకే తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలను భర్తీ చేశామని సీఎం గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా పత్రాలను నిరుద్యోగులకు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగుల జీవితంలో పన్నెండేళ్ళు వృథా అయిందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి తమకు మిగిలిందని చెప్పారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనీ, దేశ ఆర్థిక భవిష్యత్ విద్యాశాఖతో ముడిపడి ఉందని వ్యాఖ్యానించారు. అలాంటి శాఖలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం గొప్పవిషయమని పేర్కొన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశామని గుర్తు చేశారు. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం పట్ల సీఎం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరమని వాపోయారు. అందుకే విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఒక భావోద్వేగంతో ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందనీ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. అది వారి భవిష్యత్ కు పెట్టుబడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను నిర్మించబోతున్నామని చెప్పారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11,000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందనీ, క్రికెట్ లో రాణించిన సిరాజ్ కోసం నిబంధనలు సడలించి ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు. బాక్సింగ్ లోరాణించిన నిఖత్ జరీన్ కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని తెలిపారు. పారాలింపిక్స్ లో రాణించిన దీప్తి జీవాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారనీ, స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారని మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని సెటైర్ వేశారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమేననీ. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కెసిఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందని సీఎం ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కెసిఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారనీ, వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని ప్రశ్నించారు. నేను వాస్తవాలు చెబుతుంటే%% దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్ లా అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల ప్రాతిపదికన నేను రాష్ట్రాన్ని నడపను.. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి సహకారమందించాలంటూ ఉద్యోగులకు సీఎం కోరారు.



## గవర్నర్ కు స్వాగతం...

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించేందుకు విచ్చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు శాసనసభ ప్రాంగణంలో స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## నియోజకవర్గాల పునర్ విభజనపై అఖిలపక్ష సమావేశం

- జరగబోయే ప్రమాదం గురించి చర్చిద్దాం రండి
- రాజకీయ పార్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ నేత జానారెడ్డి బహిరంగ లేఖ





హైదరాబాద్ : క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో రాష్ట్రానికి ప్రమాదం పొంచి ఉంది. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి లు సంయుక్తంగా బుధవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తామని బహిరంగ లేఖలో తెలిపారు. త్వరలోనే తేదీ, వేదిక ప్రకటిస్తామని బహిరంగ లేఖ ద్వారా వారు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యతవహించాలి

**గవర్నర్ ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు**

**అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారు**

**మహిళలకు 2500 ఇవ్వకుండానే మహాలక్ష్మి పథకం గేమ్ చేంజర్ అనడం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యత వహించాలని, హామీల అమలుపై బాధ్యత తీసుకోని సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అని నిలదీశారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని, స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదని, కాబట్టి బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గరవ్నర్ ప్రసంగంపై స్పందిస్తూ ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనమేమీ లేదని, ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని విమర్శించారు. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామని స్పష్టం చేశారు. రూ. లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, దీని మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామన్న హామీని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, ఈ హామీని అమలు చేయకుండానే మహాలక్ష్మీ పథకం గేమ్ చెంజర్ అని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రాన్ని వెనక్కి నడిపిస్తూ పురోగమిస్తుందని శుద్ధ అబద్ధాలు చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరు తనానికి అద్దంపడుతోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు సంపూర్ణంగా రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయకుండానే గొప్పగా అమలు చేశామని చెప్పుకోవడం దారుణమని, ఇది ప్రభుత్వ అసమర్థతను తేటతెల్లం చేస్తున్నదని తెలిపారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## మూలాలకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నాం

**సీఎం ప్రజావాణి సక్సెస్ రేటు 66 శాతం**

**సీఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది**

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి**

**-పాల్గొన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్, ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ దివ్య**

**-ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో "" సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ "" అనే అంశంపై సింపోసియం**





హైదరాబాద్ : సమస్య మూలాలకు వెళ్లి ఆ సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని, సీఎం ప్రజావాణిలో ఇదే తరహా పద్ధతిని తాము అనుసరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో "" సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ం ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ "" అనే అంశంపై జరిగిన సింపోసియంలో చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణి అధికారులు, సిబ్బంది అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ప్రజావాణి ఇప్పటివరకు 110 వారాలు పూర్తి చేసుకుందని, ఇప్పటివరకు 92,072 దరఖాస్తు వచ్చాయని, అందులో వివిధ సమస్యలపై 53,303 దరఖాస్తులు రాగా అందులో 35,001 దరఖాస్తులను పరిష్కరించినట్లు చిన్నారెడ్డి వివరించారు. దరఖాస్తులు సక్సెస్ రేటు 66% ఉందని ఆయన తెలిపారు. మిగతా 38,769 దరఖాస్తులు వివిధ పథకాల కోసం రావడంతో వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు పంపినట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రజావాణి కి వెళితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజల్లో విశ్వాసం కలుగుతోందని ఇది కదా ప్రజాపాలన అని చిన్నారెడ్డి అన్నారు. దరఖాస్థులలో ఎక్కువ శాతం ఇళ్ల కోసం, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం వస్తున్నాయని, ధరణి లోపాలపై కూడా చాలా దరఖాస్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో పకడ్బందీగా సిస్టం ఏర్పాటు చేశామని, శాఖల వారీగా డెస్క్ ఆఫీసర్స్, నోడల్ ఆఫీసర్స్, స్టేట్ నోడల్ ఆఫీసర్, ఆన్లైన్ ద్వారా ఆయా శాఖలకు దరఖాస్థులు పంపించి మానిటరింగ్ చేసే డెస్క్, ట్రాకింగ్ డెస్క్ వ్యవస్థ పనిచేస్తోందని చిన్నారెడ్డి వివరించారు. ధరఖాస్థులు తాము స్వీకరించడమే కాకుండా వాటిపై ఎండర్స్మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లేడుతున్నామని చిన్నారెడ్డి తెలిపారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు దివ్య పేర్కొన్నారు. హైడ్రా కమీషనర్ వీ. రంగనాథ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టిన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామని, ప్రభుత్వ భూములు, ఆస్తులను కబ్జా చేస్తే సహించేది లేదని రంగనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగా రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అంధకారంలో బాల్యం..!

భావితరానికి పునాదిరాయిగా ఉండాల్సిన బాల్యం దుర్భరమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. గడపదాటిన బాల్యం వీధుల్లో మురికివాడల్లో దినమొక గండంగా జీవనం సాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 15 కోట్లు, దేశవ్యాప్తంగా 20 లక్షల మంది పిల్లలు వీధుల్లో జీవనం సాగిస్తున్నట్లు అంచనా. వీరంతా రైల్వే ప్లాట్‌ఫామ్‌లు, బస్‌స్టాండ్‌లు, మురికివాడలు, ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్నారు. చెత్త ఏరుకోవడం, చిన్నాచితక ఫుట్‌పాత్ పనులు చేయడం వీరికి అత్యంత సాధారణ జీవనోపాధిగా మారింది. 72 % మంది పిల్లలు ఆరేళ్ల పైబడి ఉండి, బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. అశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తుండటంతో తరచుగా అనారోగ్యానికి గురవుతుండటం, ఆకలిని ఎదుర్కొంటూ పోషకాహార లోపంతో ఉంటున్నారు. న్యూఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి నగరాల్లోని వీధులు మురికివాడలు ఇందుకు అద్దంపడుతున్నాయి. వ్యూహాత్మక కారణాలవల్ల తమ కుటుంబాలను, ఇళ్లను విడిచి వీధుల్లోకి చేరుతున్నారు. కుటుంబ సమస్యలతో 39.1%, పేదరికం కారణంగా 20.9%, నగరాన్ని చూడాలని వచ్చి తప్పిపోయినవారు 3.6% మంది పిల్లలు వీధిబాలలుగా గుర్తించినట్లు పలు సర్వేలు వెల్లడించాయి. మన రాష్ట్రంలో సుమారు 34,037 మంది వీధిబాలలను మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో గుర్తించారు. చదువుకోవాల్సిన వయసులో భిక్షాటన, వీధుల్లో వస్తువులు అమ్ముకోవడం, రోడ్ల పక్కన దుకాణాల్లో పనిచేయడం, కూలిపని, మోటార్ మెకానిక్ షెడ్డుల్లో, హెూటల్స్ ఉపాధి మార్గాలుగా ఉన్నాయి. జీవన సంగ్రామ ప్రాంగణంలో అలుపెరగని సమరం సాగిస్తున్న వీధి బాలల మనసులు తడితే ఎన్నెన్నో కథలు.. మరెన్నెన్నో విషాదగాథలు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు నోచుకోలేక విధివంచితులుగా మిగిలినవారు, కన్నతల్లి మరణిస్తే రెండో పెళ్ళిచేసుకున్న తండ్రిపై ద్వేషంతో విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టినవారు, తల్లెవరో, తండ్రెవరో తెలియని దయనీయ స్థితిలో గాలికీ, ధూళికీ పెరుగుతున్న అభాగ్యజీవులు.. ఇలా ఎందరో పిల్లలు సరైన దిశాదర్శనం లేక మొగ్గలోనే వాడిపోతున్న జీవితాలకు సంకేతాలుగా మిగిలిపోతున్నారు. మన దేశంలో ప్రతి 18 మంది పిల్లల్లో ఒకరు కార్మికుడని గణాంక వివరాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని 28% మంది పిల్లలు విద్యాబుద్ధులకు నోచుకోవడం లేదు. కొవిడ్ కారణంగా 'లాక్ డౌన్'లో ఉన్న సమయంలో వీరి పరిస్థితి మరింత అధ్వానంగా ఉండింది. ఈ దశలో అందరూ కేంద్ర ప్రభుత్వంవైపు ఆశగా చూసినప్పటికీ, 'అసలు వాళ్ళంతా ఏ రాష్ట్రాలవారు, వాళ్ళు ఎక్కడికి వలస వెళ్లి ఏమి చేస్తున్నారు, గణాంకాలు ఏవీ తమ వద్ద లేవు' అని ప్రభుత్వం పార్లమెంట్‌లోనే తన నిస్సహాయతను వ్యక్తం చేసింది. దీంతో ఆ పిల్లల ఉనికి ప్రశ్నార్థకంగా మారడం, చాలా మంది మరణించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదలావుండగా, వీధిబాలలు వీరి నిస్సహాయత చవకైన కూలీలుగా మారి కొంతమందికి లబ్ధి చేకూర్చుతోంది. వీధిబాలల సంరక్షణ, భద్రత, పునరావాసం కోసం జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) రూపొందించిన ప్రామాణిక విధివిధానాలను అమలు చేయాలని, బాలస్వరాజ్ పోర్టల్‌లలో నమోదైన పిల్లలను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు కూడా ఆదేశించింది. వీధి బాలలను ఆశ్రయ కేంద్రాలకు తరలించడంకన్నా వారి కుటుంబాలతో కలిపేందుకు ప్రయత్నించాలని, వారికి అవసరమైన సంరక్షణ, భద్రతను అందజేయాలంటూ నిబంధనలు సూచిస్తున్నప్పటికీ ఆయా రాష్ట్రాలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తదితర వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో వీధి బాలల జీవితం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా మారింది. ఏ రోజుకు ఆ రోజు పనిచేస్తేనే గానీ కడుపు నిండని వీధి బాలలు చెత్త ఏరుకోవడం, భిక్షాటన, కూడళ్ల వద్ద వస్తువులు అమ్మడం వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది దళారుల ఉచ్చులో చిక్కుకుని మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలను దొంగచాటుగా విక్రయిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. విధి నిర్వహణలో భాగంగా శక్తినిమించిన పనులు చేయడంతో గాయాల పాలవడం, అనారోగ్యం వంటి సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి. దీనికితోడు అపరిశుభ్రతమైన వాతావరణంలో జీవనం సాగిస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. చాలా మంది పిల్లలకు జనన, కుల, కుటుంబ ఆదాయ ధ్రువీకరణ గుర్తింపు వంటి పత్రాలు లేకపోవడంతో విద్య, సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. ఈమేరకు ప్రభుత్వం పలు విధానాలు రూపొందించినప్పటికీ వీటిపై ఈ పిల్లలకు అవగాహన లేకపోవడంతో వాటిని అందుకోలేకపోతున్నారు. ఇంటికి, తల్లిదండ్రులకు దూరమైన పిల్లల జీవితం దాదాపుగా వీధుల్లోనే ముగుస్తుండటం బాధాకరమైన విషయం. మురికివాడల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వాలు, సురక్షితమైన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో విఫలమయ్యాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వలసల సంఖ్య రెట్టింపైంది. చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాల సంఖ్య పెరిగింది. దీంతో మురికివాడలు పెరిగిపోయాయి. దోపిడీ, భిక్షాటన, మాదకద్రవ్యాల విక్రయం వంటి కార్యకలాపాలు కుటుంబాలకు ఆర్థికసాయంగా నిలుస్తోంది. ఈ ప్రమాదకర ఉపాధిమార్గాలు పిల్లల్లో నేరపూరిత మనస్తత్వాన్ని పెంచుతున్నాయి. క్రమంగా లైంగిక హింసకు బాధితులుగా మారుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి 'బేటీ బచావో బేటీ పడావో' వంటి విధానాలను జువెనైల్ చట్టం వంటి చట్టపరమైన రక్షణలతో అనుసంధానించడం అవసరం. మురికివాడ ప్రాంతాలకు అనుగుణంగా ఈ విధానాల పరిధిని విస్తరించాలి. మురికివాడల పిల్లలజీవితాలను మార్చడం ద్వారా నిజమైన, దీర్ఘకాలిక మార్పును ఆశించవచ్చు. మురికివాడల పిల్లలను పోషకాహార లోపం, దోపిడీల బారినుంచి రక్షింపబడాలి. స్థిరమైన సామాజిక మార్పుకోసం అట్టడుగువర్గాల మద్దతు ఎంతో అవసరం. పిల్లల రక్షణకోసం వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాలి.

# ఉపాధి కల్పన ప్రభుత్వం బాధ్యత కాదా?

స్వాతంత్ర్యం వచ్చిందని చెబుతున్న దగ్గర నుండి యువత ప్రధానంగా ఎదుర్కొంటున్న ఉద్యోగ, ఉపాధి కల్పనలో పాలక ప్రభుత్వాలన్నీ ఉద్దేశ పూరిత వైఫల్యం చెందాయి. గ్రామీణ ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ప్రజల అవసరాలను తీర్చే ఉత్పత్తి పరిశ్రమలను నెలకొల్పకుండా, సామ్రాజ్యవాద దేశాల పరిశ్రమలకు కావాల్సిన ముడి వస్తువులను, చిన్నచిన్న యంత్రాలను తయారు చేసే పరిశ్రమలు, సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలకు అనుగుణమైన కొన్ని బడా పరిశ్రమల స్థాపన అనే విధానాలు నేటికీ అమలు జరుపుతూ వస్తున్నాయి. ఫలితంగా పారిశ్రామిక అభివృద్ధిలోనూ, ఉద్యోగ, ఉపాధి కల్పనా వైఫల్యంలో దేశం కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారంలో పాలక పార్టీలు, ఏర్పడిన ప్రభుత్వాలు దేశంలో నిరుద్యోగ, ఉపాధి సమస్యను పరిష్కరించి యువతకు మంచి భవిష్యత్తును అందించేందుకు, ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పే మాటలు, మాటలకే పరిమిత కాగా, నిరుద్యోగం మాత్రం పెరుగుతూనే ఉన్నది. జీవితం వెడల యువతలో నిరాశ, నిస్పృహలు మాత్రం పెరుగుతూ ఉన్నాయి. పాలకుల విధానాల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గటంతో నిరుద్యోగ శాతం పెరుగుతూ ఉంది. 1980లో ప్రపంచ బ్యాంక్ డేటా ప్రకారం నమోదు అయిన నిరుద్యోగ రేటు 2.8% గా ఉంది. అందుకు కారణం ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయ రంగంలో ఉపాధి పొందటమే కారణమని పేర్కొంది. 1990లో సరళీకరణ ఆర్థిక విధానాల కాలంలో కార్మిక మార్కెట్లో తీవ్ర మార్పులు జరిగాయి. సరళీకరణ ఆర్థిక విధానాల ద్వారా సృష్టించబడిన పరిస్థితులు గ్రామీణ ప్రాంతం నుండి ప్రజలు ఉపాధి కోసం నగరాలకు వలసలు పోయేలా చేసింది. అంతే కాకుండా నిరుద్యోగ రేటు 2.8% నుంచి 6%కి పెరిగింది. నేషనల్ శాంపిల్ సర్వే, గణాంకాల కార్యక్రమాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్మిక శక్తి సర్వేల ప్రకారం 2009- 10లో ఉపాధి రేటు 39.2% నుండి 2011 -12లో 36.6% కి పడిపోయింది. 2013-2014లో 5.42 % గా ఉన్న నిరుద్యోగం కరోనా పరిస్థితుల కారణంగా 2020లో 8% కాగా, 2022లో 7.33% తగ్గి, 2023లో 8.4% పెరిగింది. 2024 మే నాటికి 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగం అదే సంవత్సరం జూన్ నాటికి 9.2 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాలలో కూడా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. 2024 మే లో 8.6% ఉండగా, జూన్ నాటికి 8.9% కి పెరిగింది. దేశవ్యాప్తంగా మహిళల విషయం చూస్తే పట్టణ ప్రాంతంలో 21.36% ఉంటే, గ్రామీణ ప్రాంతంలో 17.1% నిరుద్యోగులుగా ఉన్నారు. 48.6% మహిళల నిరుద్యోగులతో జమ్మూ-కశ్మీర్ మొదటి స్థానంలో ఉండగా, కేరళ 46.6%తో రెండవ స్థానంలో ఉంది. 39.4% తో ఉత్తరాఖండ్ మూడవ స్థానంలో, 35.9%తో హిమాచల్‌ప్రదేశ్‌లు కొనసాగుతున్నాయి. పురుష నిరుద్యోగంలో కూడా 24.3% తో కేరళ మొదటి స్థానంలో ఉండగా, తర్వాత స్థానాలు ఒడిశా, రాజస్థాన్, హిమాచల్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఉన్నాయి. భారతదేశంలో నిరుద్యోగం తాండవిస్తున్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ), మానవాభివృద్ధి సంస్థ (ఐ హెచ్‌డి) సంయుక్త అధ్యయనం వెల్లడించింది. 'భారత నిరుద్యోగ నివేదిక 2024లో పలు కీలక విషయాలను వెల్లడించింది. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి. అనంత నాగేశ్వరన్ విడుదల చేశారు. ఈ నివేదిక చదువుకున్న యువత ఉద్యోగాలు లేక నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలిపింది. 2022 నాటికి దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో 83% యువకులేనని నివేదిక పేర్కొంది. దేశం మొత్తం నిరుద్యోగుల్లో చదువుకున్న యువత 2000 సంవత్సరం నాటికి 54.2 % ఉండగా, 2022 నాటికి 67.7% కి పెరిగింది. ఇది దేశానికి తీవ్ర సమస్యగా మారిందని నివేదిక చెప్పింది. ప్రస్తుతం నిరుద్యోగులైన యువ విద్యావంతుల్లో మహిళలు 67.7% ఉంటే, పురుషులు 62.2 శాతంగా ఉన్నారని నివేదించింది.

ఇవన్నీ చెబుతూనే నిరుద్యోగాన్ని తగ్గించటంలో ప్రభుత్వాలే అన్నీ చేయలేవని నాగేశ్వరన్ చెప్పటం మోడీ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేయటమే. భారత రాజ్యాంగంలో పని చేయగలవారికి ఉద్యోగ, ఉపాధి కల్పించటం ప్రభుత్వాల బాధ్యతగా పేర్కొంది. ఉద్యోగ కల్పనను ప్రభుత్వాలే పూర్తిగా చేయలేవని నాగేశ్వరన్ చెప్పటం రాజ్యాంగ విరుద్ధం కాదా! ప్రభుత్వమే బాధ్యత వహించి పబ్లిక్, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు కల్పించి ఉద్యోగుల, కార్మికుల హక్కులను పరిరక్షించాల్సింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక చట్టాల పేరుతో, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి, వారిని పారిశ్రామికవేత్తలకు బానిసలను చేయచూస్తున్నది. 2014లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ కూటమి వాగ్దానం చేసింది. మోడీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వ పాలనకు 10 సంవత్సరాల, 9 నెలలు గడిచి పోయింది. ఎన్‌డిఎ వాగ్దానం ప్రకారం 20 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించాలి. చేసిన వాగ్దానం ప్రకారం ఉద్యోగాలు కల్పించకపోగా, గత ఐదు సంవత్సరాల్లో 12 కోట్ల ఉద్యోగాలను మోడీ ప్రభుత్వం తీసివేసింది. ఉపాధి కల్పించానని చెప్పుకుంటున్న దానిలో కూడా సగం మంది యువత స్వయం ఉపాధి ద్వారానే ఉపాధి పొందారు. 2012తో పోల్చుకుంటే మోడీ పాలనలో నిరుద్యోగం మూడు రెట్లు పెరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిరుద్యోగం తీవ్రంగానే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగంతో యువత కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ చేసిన యువత ఉద్యోగాలు లేక అల్లాడుతున్నారు. 2024 మే నెలలో లేబర్ బ్యూరో విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్‌ఎఫ్‌ఎస్) గణాంకాలు ఈ వాస్తవాన్ని వెల్లడించాయి.


రాష్ట్రంలో నిరుద్యోగ రేటు 17.5% నమోదు అయిందని సర్వే గణాంకాలు తెలిపాయి. ఇందులో పురుషుల నిరుద్యోగం 16.4% కాగా, మహిళల నిరుద్యోగం 19.7% గా నమోదు అయింది. నిరుద్యోగంలో ఎపి 10వ స్థానంలో ఉంది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 1 0నెలలు గడిచినా ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ఉద్యోగాలు భర్తీ చేయకపోగా, 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లకు ఉపాధిని దూరం చేసింది. బేవరేజ్ కార్పొరేషన్‌లో పని చేసే 20 వేల మంది ఉద్యోగులను చంద్రబాబు ప్రభుత్వం తొలగించింది. తెలంగాణలోనూ నిరుద్యోగంతో యువత అల్లాడుతున్నారు. 2023 ఎన్నికల ప్రచారంలో 2 లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలో భర్తీ చేస్తానని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. జాబ్ క్యాలెండర్ల హామీ ఇచ్చింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 లెక్కల ప్రకారం తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ రేటు 34%గా ఉంది. పట్టణ ప్రాంతంలో 65%గా ఉంది. తెలంగాణ ఏర్పడిన 10 సంవత్సరాల్లో 60 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. చదువుకున్న 15-29 ఏళ్ల యువతలో ప్రతి నలుగురిలో ఒకరు నిరుద్యోగులుగా ఉన్నారు. త్వరలో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు కార్యాచరణలోకి రావటంలేదు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా రెండు లక్షల ఉద్యోగాల కల్పన ఆచరణలో విఫలమైంది. మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్, ఎపిలో చంద్రబాబు నాయకత్వాన ఉన్న మూడు పార్టీల కూటమి యువత ఓట్లను పొందేందుకు ఉద్యోగ కల్పన అనే ఎరను ముందు పెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తూనే ఉన్నాయి. నిరుద్యోగానికి, ఉపాధి లేమికి కారణమైన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవటం లేదు. సమగ్ర భూ సంస్కరణలు అమలు జరిపి పేదలకు భూమి లభించినప్పుడే గ్రామీణ నిరుద్యోగం తగ్గుతుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ప్రజల అవసరాలకు అనుగుణమైన పారిశ్రామిక అభివృద్ధి జరగటం ద్వారా దేశంలో నిరుద్యోగ సమస్య అదుపులోకి వస్తుంది. ఇలాంటి విధానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకం. అందువల్లే దేశంలో నిరుద్యోగ సమస్య తగ్గటంలేదు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ యువత, గ్రామీణ, పట్టణ పేదలు దేశవ్యాప్తంగా సమైక్యంగా ఉద్యమించాలి.

# వెలుగువైపు నడిపించే హెూలికా దహనం

హెూలికా దహనం (చోటీ హెూలీ) చెడుపై మంచి లేదా రాక్షసత్వంపై మానవత్వం గెలిచిన రోజుగా హిందూ సమాజం భక్తిపూర్వకంగా మహదానందంతో జరుపుకున్నారు. జీవితంలో అహంకారం దుష్టశక్తుల రూపంలో వచ్చే కష్టనష్టాలనే చీకట్లను కాల్చి వేస్తూ భక్తి, దేవుడిపై నమ్మకం, మంచి వెలుతురు వైపు నడిచే రోజుగా హెూలికా దహన పర్వదినాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. 13 మార్చిన రాత్రి ప్రదోష వేళల్లో హెూలికా దహనం, 14 మార్చి ఉదయం హెూలీ రంగుల పండుగను జరుపుకోవడం కొనసాగుతూ వస్తున్నది. ఒడిసా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో హెూలీకి ముందు రోజు "డోల్ పూర్ణిమ" వేడుకలను జరుపుకుంటూ కృష్ణుడు, రాధల విగ్రహాలను తీసుకువచ్చి, రంగు ధూళితో మసకబార్చి, వీధుల నిండా ముగ్గులు వేసి పర్వదిన ప్రేమామృత సారాన్ని ఆస్వాదిస్తారు. హెూలికా దహనంతో దుష్టశక్తులు, వ్యాధుల వ్యాప్తి, ఆర్థిక ఇబ్బందులను కాల్చి బూడిద చేసే మంటలుగా హెూలికా దహనాన్ని నిర్వహిస్తూ ఎండు కర్రలు, పిడకలు, ఎండు ఆకులు లాంటివి వేసి మండిస్తూ, ఆ మంటల చుట్టు సంతోషంగా నాట్యాలు, ప్రదక్షిణలు/ ప్రార్థనలు చేయడం, హెూలికా బొమ్మను మంటల్లో వేసి దుష్టశక్తులను దహనం చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ మంటల వెలుగులకు టెంకాయలు, గోధుమలు, చెరుకు గడలు, కర్పూరం, బుక్కగులాలు లాంటివి సమర్పిస్తూ మంటల చుట్టు భక్తితో ప్రదక్షిణలు చేస్తారు. పుష్కలంగా పంట దిగుబడి రావాలని, చీడపీడలు తొలిగి పోవాలని రైతులు వేడుకుంటారు. హెూలికా మంటలు పర్యావరణ శుద్ధికి, వ్యాధి కారక చెడు సూక్ష్మజీవుల దహనానికి, ఆ బూడిదను ఒంటికి పూసుకోవడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరగడానికి కూడా సహకరిస్తాయని నమ్ముతారు. చలికాలం పోతూ వసంత రుతువు ఆగమనానికి గుర్తుగా కూడా ఈ పండుగను పరమానందంతో భక్తిపూర్వకంగా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. హిందూ పురాణశాస్త్రాల ప్రకారం ప్రహ్లాదుడు, హిరణ్యకశపుడి కథను మూలంగా తీసుకొని వివరించడం జరుగుతుంది. క్రూరత్వం కలిగిన హిరణ్యకశపుడనే రాక్షస రాజు తానే భగవంతుడినని, తనను మాత్రమే అందరు పూజించాలని ప్రజలపై ఒత్తిడి తెస్తాడు. అతని సుపుత్రుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తి భక్తుడిగా జపం చేస్తూ, తండ్రి మాటలను పెడచెవిన పెడుతూ భగవాన్ విష్ణువు భక్తిలో మునిగి పోతాడు. తన కూమారుడిపై ఎంత ఒత్తిడి లేదా ఎన్ని బాధలు పెట్టినా విష్ణు జపం మానకుండా తండ్రి కోపానికి గురి అవుతాడు. హిరణ్యకశపుడి సోదరి హెూలికాకు అగ్నిని తట్టుకునే ప్రత్యేక వరం ఉంటుంది. దానిని ఆసరాగా చేసుకొని ప్రహ్లాదుడిని తన ఒడిలో కూర్చోపెట్టుకొని మంటల్లో దిగాలని హిరణ్యకశపుడు కోరుతాడు. అలా ప్రహ్లాదుడితో పాటు హెూలిక కూడా మంటల్లో కూర్చోవడంతో చెడు బుద్ధి ప్రదర్శించిన హెూలికా ఆ మంటల్లో దహనం కావడం, సద్బుద్ధిగల విష్ణు భక్తుడైన ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడడం జరిగింది. అందు వల్ల హెూలికా దహనం రోజున మంటల్లో హెూలికా బొమ్మను కూడా దహనం చేస్తూ చెడును పారద్రోలడం ఒక సదాచారంగా వస్తున్నది. హిందూ సమాజంలో హెూలీ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. భారత్‌లో ప్రతి ఏట ఫాల్గుణ మాస పౌర్ణమి పుణ్య గడియల్లో మార్చి 14, 2025న పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతున్నది. హెూలీ పండుగ ముందు రోజు 13 మార్చి 2025న హెూలికా దహనం నిర్వహిస్తారు. హెూలీ పండుగ రోజు సరదాగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా అందరూ కలిసి సంబరాలను చేసుకుంటారు. చెడుపై మంచి విజయం, శీతాకాల ముగింపును హెూలీ సూచిస్తుంది. పంట దిగుబడులకు కృతజ్ఞతాపూర్వకంగా కూడా ఈ పర్వదినాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకుంటారు. హెూలీ రోజు ఉదయం రంగు పొడులను పూసుకోవడం, స్వీట్లు పంపిణీ చేసుకోవడం, భంగ్ లేదా తండై తాగడం, పలు రకాల స్నాక్స్ తినడం, నృత్యాలు చేయడం, రోడ్ల వెంట,

ఇంటి ముందర, ఊరువాడల్లో బంధువులు, స్నేహితులు సప్తవర్ణాల రంగులను చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల నడుమ నీటి తుపాకులతో రంగు నీటిని పిచికారీ చేసుకుంటూ ప్రజలంతా సమూహాలుగా చేరి పరమానంద భరితంగా పర్వదినాన్ని ఆస్వాదిస్తారు. హెూలీ సంబరాల అనంతరం స్నానాలు చేసి సాయంత్ర వేళల్లో బంధువుల ఇళ్లకు వెళ్లి పెద్దలకు పాదాభివందనం చేస్తూ ఆశీర్వచనాలు పొందుతారు. మనలో దాగిన చెడు ఆలోచనలు, ప్రతికూల భావాలను హెూలికా లేదా భోగి మంటల్లో దహనం చేస్తూ మంచి బాటన నడవడానికి నేడే శ్రీకారం చుడదాం, ఇతరుల దురాలోచనలను సహితం అగ్నికి అర్పిస్తూ, రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాలు నింపాలని కోరుకుంటూ, సద్గుణ సమాజ స్థాపనకు పూనుకుందాం, సమాజ శాంతికి గొడుగులు పడదాం.

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల



అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు. 1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించారు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగినపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు,

కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు.

హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్మృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్‌గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వ్మాయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు.

వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు. ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# రక్తదాన ఉద్యమాలు నిరంతరం కొనసాగాలి

## – విశ్రాంత ప్రిన్సిపల్ : బుర్ర మధుసూదన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి12(వుదయం ప్రతినిధి): రక్త దాతల కొరతతో అనేక నిండు ప్రాణాలు గాల్లో కలవడం అత్యంత బాధాకరమని, భారత యువత రక్తదాన యజ్ఞాన్ని నిరంతరం కొనసాగించారని విశ్రాంత ప్రధానాచార్యులు లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్‌లో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ ఆక్టివిస్ట్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త రక్తదాన వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి ఒక యువకుడు ఏడాదికి కనీసం 2 లేదా మూడు సార్లు రక్తదానం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. 94వ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అమరత్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కన్నెవేని యాదవ రాజు, కరీంనగర్ 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 21 – 23 మార్చి మూడు రోజుల్లో 800 జిల్లాల్లో 2400 రక్తదాన శిబిరాలను నిర్వహించి 1.5 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అంకితభావం కలిగిన బాధ్యులను డా: బుర్ర మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

# శాంతిగని లాంగ్ వాల్ ప్రాజెక్టు అనుమతులు ఇవ్వద్దు



బెల్లంపల్లి, మార్చి 12 (వుదయం ప్రతినిధి) శాంతిగని లాంగ్ వాల్ ప్రాజెక్టుకు పొల్యూషన్ బోర్డ్ అనుమతులు ఇవ్వద్దని నిజామాబాద్ లోని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ ఆఫీస్ లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్ క ప్రభావిత గ్రామాల ప్రజలు విన్నవించారు.

ఈ సందర్భంగా వారు శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ప్రభావిత గ్రామాల్లో జరుగుతున్న కాలుష్యాలను, నష్టాలను వివరించి లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ అనుమతులను ఇవ్వకుండా తద్వారా ప్రాజెక్టు రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ప్రభావిత గ్రామాల రైతులు సింగతి సత్యనారాయణ, రామగౌని అశోక్ గౌడ్, సింగతి రవి, బాకం సుమన్, గోమాస వినోద్ కుమార్, సదువుల వెంకటరమణ, బుక్య రాజు, బోయినపల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ చైర్మన్.



# శ్రీవారి సన్నిధిలో చల్లా దంపతులు..



పరకాల మార్చి 12 (వుదయం ప్రతినిధి): కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి – జ్యోతి దంపతులు బుధవారం రోజున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఇనుపరాతి గుట్ట భూముల పై అధికారులతో కలెక్టర్ సమీక్ష

హనుమకొండ, మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, దేవునూరు గ్రామాల్లో విస్తరించి ఉన్న ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్ అధికారులు గుర్తించిన వ్యవసాయ పట్టాభూముల పై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ల్యాండ్ సర్వే విభాగం ఏడి శ్రీనివాసులు, ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం, అటవీ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల సర్వే, సంబంధిత రైతుల గుర్తింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పలు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఉండి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని వారి భూములను కూడా అటవీ శాఖ తమ ఆధీనంలోకి తీసుకోగా వాటిని తిరిగి గుర్తించి ఆ పట్టా



భూములను రైతులకు స్వాధీన పరచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు చెందిన 45 ఎకరాల వ్యవసాయ భూమిని వారి ఆధీనంలోనే ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, వేలేరు తహసీల్దార్ కోమి, అటవీ, సర్వే, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించిన మడుపల్లి హైస్కూల్ విద్యార్థులు

మధిర,మార్చి12(వుదయం ప్రతినిధి) పీఎం శ్రీ స్కీమ్లో ట్వినింగ్ అఫ్ ద స్కూల్స్ కోసం బుధవారం స్థానిక కృష్ణాపురం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను మడుపల్లి హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో తరగతి గది పరిశీలన, డైనింగ్ హాల్, కిచెన్ ,ఆటస్థలం తదితర వసతులను ఆసక్తిగా పరిశీలించి అనేక విషయాలను విద్యార్థులు నేర్చుకోన్నారు. మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు పాఠశాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ అంశాలే కాకుండా మరిన్ని మంచి విషయాలు తెలుసుకునే వెసులుబాటు ఉంటుందని




ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేగండ్ల శ్రావణి సహకారంతో మడుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు,ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి, పీఎం శ్రీ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్, జిల్లా పీఎం శ్రీ స్కీం బాధ్యులకు ప్రధానోపాధ్యాయులు నరసింహారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్, మార్చి12(వుదయం ప్రతినిధి): సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ డీఎస్పీ హసీబుల్లా సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆదిలాబాద్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులతో సైబర్ క్రైమ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహిళలలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించడానికి ర్యాలీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనుమానిత ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఐ సునీల్ కుమార్, షీటీం ఇబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రగతి గ్రామ సమైక్య మహిళా దినోత్సవ వేడుకలు

- ♦ 500 మంది మహిళలతో ఘనంగా వేడుకలు
- ♦ ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి
- ♦ మహిళ శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 12 (వుదయం ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య వివో పద్మ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కే.టి స్కూల్ మేదర బస్తి కొత్తగూడెం వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా సింగరేణి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్ రామవరం డిస్టిక్ మిషన కోఆర్డినేటర్ రూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలని నిరంతరం మహిళను గౌరవించాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని వారన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని వారన్నారు. మాజీ చైర్పర్సన్ సీతా లక్ష్మీ మాట్లాడుతూ భర్త కాపు కృష్ణ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అంతకుముందు టీచర్గా పని చేశానని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నారని



అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యానిర్వహకులు వివోఏ పద్మ రత్నకుమార్ ని అభినందించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టిఆర్ఎస్ నాయకురాలు కాపు సీతాలక్ష్మి.. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నా మాట్లాడుతూ చదివే మహిళ సాధికారతకు ప్రధాన ఆధారమని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛనిస్తూ మంచి విద్యను అందించాలని వారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. మహిళల కొరకు ఇందిరా శక్తి అనే కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్ని రంగాల్లో మహిళలు ఉండాలని ప్రభుత్వం ఇటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని పథకాలు మహిళా చేతుల్లోనూ ఉంటున్నాయని భర్త వంద రూపాయలు ఇవ్వు అనే పరిస్థితి వచ్చిందని మహిళా విజయమని అన్నారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ ఈ సంక్షేమ శాఖలో ట్రాన్స్లేటర్ మహిళలు బాలికలు అందరికీ అండగా ఉంటుందని ఎవరైనా మనకు కష్టం వస్తే 181 కి కాల్ చేయవచ్చు అని మీకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకోవాలని వారు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించిన ప్రగతి గ్రామ సమాఖ్య. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం వందమంది మహిళలను సన్మానించడం జరిగింది. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ మహిళ సెక్రటరీలను శ్వేత మండల సమైక్య సీసీలు చుంచుపల్లి మండల వివో ఏల కు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన ప్రగతి గ్రామ సమైక్య. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమాఖ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ఆర్గనైజర్ రత్నకుమార్. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు ఉమా సుమ లావణ్య మల్లేశ్వరి మహిళ సాదరిక సభ్యులు సాహితీ ప్రియాంక సీసీలు భాగ్యమ్మ సత్యవతి పంచాయితీల మహిళా సెక్రటరీలు జక్కంపూడి షర్మిల అజ్మీరా ఇందిరా దండబోయిన లలిత బూదకూరి నర్మదా బానోతు భూమిక వివో ఏలు స్వర్ణ రేఖ రేష్మా రోస్ రమ జయ జాల విజయ కావ్య మై మున్నీసా స్వరూప లక్ష్మి యమునా శ్రీలత లావణ్య సంకీర్తన మహేశ్వరి సరిత అకౌంటెంట్ వింధ్య ఎమ్మెస్ అధ్యక్షురాలు రాజకుమారి. అందర్నీ ఉత్తేజపరిచిన యాంకర్ స్నేహ. కార్యక్రమం విజయవంతంలో కృషిచేసిన మాజీ వార్డు నెంబర్ శివ లక్ష్మణ్ సతీష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమైక్య.

# గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలి



బెల్లంపల్లి, మార్చి 12 (వుదయం ప్రతినిధి)గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు సూచించారు. బుధవారం తాండూర్ మండలంలోని కిష్టంపేట, తాండూర్ రాజీవ్ నగర్ గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. నర్సరీ , సెగ్రిగేషన్ షెడ్డు, అదేవిధంగా తడి పొడి చెత్తను వేరు వేరు గా సేకరించి సెగ్రిగేశన్ షెడ్డు కు తరలించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ప్లాస్టిక్ బాటిల్స్,కవర్స్ లేకుండా సేకరించి తరలించాలని చెప్పారు. ఇంటి పన్నులు 100% వసులయ్యేలా చూడాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి జి. అనీల్ కుమార్, కార్యదర్శులు ఎం ఉదయ్ కుమార్, డి దివాకర్ రమాదేవి ఉన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు డ్రైనేజీ ఆక్రమణ...





చంద్రుగొండ, మార్చి 12 : (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని జూలూరుపాడు రోడ్డుకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ని డ్రైనేజీని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. రహదారి వెడల్పులో భాగంగా చంద్రుగొండ నుండి జూలూరుపాడు వెళ్లే రహదారి కి ఇరువైపులా డ్రైనేజీని నిర్మించారు. నిర్మాణం ఇంకా పూర్తిస్థాయిలో కాకముందే డ్రైనేజీ పై బడ్డీ కొట్టులు, తాత్కాలిక షాపులను కొందరు వ్యాపారులు అక్రమంగా ఆక్రమించుకొని నిర్మిస్తున్నాను. ఆర్ అండ్ బి శాఖ లోని ఓ అధికారి, అధికార పార్టీ నేత అండదండలతో ఆక్రమంలో జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆక్రమించుకున్న తాత్కాలిక షాపులను అద్దెలకు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ రహదారిని డ్రైనేజీని ఆక్రమించుకొని అద్దెకి ఇవ్వడం పట్ల గ్రామస్తులు ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి డ్రైనేజీని ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుచున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారిని సత్కరించిన వీర శైవ లింగాయత్ సమాజ సభ్యులు

సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం టౌన్ మార్చి12(వుదయం ప్రతినిధి): ఉమ్మడి కరీంనగర్–మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన బిజెపి అభ్యర్థి సిహెచ్ అంజి రెడ్డి గారిని వారి నివాసంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా సభ్యులు, పటాన్చెరు మరియు బీరంగూడ సమాజ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు.

ఈ సందర్భంగా అంజి రెడ్డి గారు మాట్లాడుతూ సమర్థవంతులైన నాయకులను గెలిపించడానికి పాటుపడిన కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో వచ్చే గ్రామ, మండల,
జిల్లా, రాష్ట్రస్థాయి ఎన్నికలలో సమర్థవంతులైన నాయకులను ఎన్నుకోవాలని, దేశ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వీరశైవ లింగయత్ సమాజం రాష్ట్ర స్థాయి నాయకులు జగదీశ్వర్ గారు మాట్లాడుతూ బసవేశ్వరుని సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్న మోడీ



గారి నాయకత్వంలో దేశ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వీరశైవ లింగాయత్ సమాజం గౌరవాధ్యక్షులు సులుగుంటి సిద్దేశ్వర గారు మాట్లాడుతూ అంజి రెడ్డి గారికి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, వీరశైవ లింగాయత్ సభ్యులు రాజకీయంగా బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర



నాయకులు బస్వరాజు గారు,

వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు గారు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ గారు, యువజన విభాగ అధ్యక్షులు మల్లికార్జున గారు, ప్రధాన కార్యదర్శి నవీన్ గారు మరియు మహిళా నాయకులు, అధిక సంఖ్యలో సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి విక్రం గౌడ్





అనంతగిరి, వుదయం (మార్చి 12)కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాలవరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి విక్రం గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ,పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మాగి నరేష్,పాలవరం గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య,పాలవరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

నిర్మల్, మార్చి12(వుదయం ప్రతినిధి): భైంసాలో అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయినాథ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను హరిహర క్షేత్రం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వాములు ఊరేగించారు. పట్టణంలో మహిళలు హారతులతో స్వామి వారి ఊరేగింపునకు స్వాగతం పలికారు. అయ్యప్ప నామ స్మరణతో ప్రధాన విధులు మారుమోగాయి.

# మేదరి సంఘ భవనానికి నిధులు మంజూరు

బోథ్, మార్చి12(వుదయం ప్రతినిధి): భైంసా పట్టణ కేంద్రంలోని వార్డు నెంబర్ 10లోని మేదరి సంఘ భవన నిర్మాణం కోసం రూ. 2 లక్షల 50 వేలు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తెలిపారు. మంజూరైన ప్రొసీడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్కకు సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# డా, భగీరద్ నేత్రుత్వంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు

## మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు



వరంగల్ వెస్ట్ మార్చ్ 12 (ౡదయం విలేఖరి): వరంగల్, ఖిల్లా వరంగల్ లో మిల్స్ కాలనీ చర్చిలో మెడికేర్ జనరల్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో కార్డియా స్పెషలిస్ట్ డా, భగీరద్ నేత్రుత్వంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితంగా ఇసిజి, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. మహేందర్ పాస్టర్, సుజాత అమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆరోగ్యము పట్ల అవగాహనా కల్పిస్తూ డాక్టర్ భగీరత్ ఐత పర్యవేక్షణలో డాక్టర్ శాంతి, కమలాకర్, రాజమణి, మౌనిక,
స్వీటీ, ఈశ్వర్, ఆకాష్, అరుణ్, మోహ సాయి ,హాస్పిటల్ సిబ్బంది,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు .

# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా.

## చలివాగు తో వ్యాపారం చేసిన ఘన చరిత్ర మాజీ ఎమ్మెల్యేది



శాయంపేట12 (ౡదయంప్రతినిధి) భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రాజకీయ లబ్ధి కోసమే రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ధర్నా పేరుతో దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని చలివాగులో పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే ధర్నా నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని,
వారి పంటలకు కాంగ్రెస్ మండల నాయకులు రక్షణగా ఉంటారని భరోసా ఇచ్చారు. భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో వీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు. చలివాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల విజ్ఞప్తి మేరకు జాలు కలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉ ఒడగా చలివాగు ను అడ్డుపెట్టుకొని చాపల వ్యాపారం చేశారని, కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన హీన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఉనికి కోసం రైతులను ఆందోళనకు గురి చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసవి రవి, సదయ్య, జక్కుల సంపత్, రాజు, జగన్, రాజయ్య, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.బి

# ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు




నాగర్ కర్నూల్ మార్చి 12(ౡదయం ప్రతినిధి) ప్రస్తుతం ఎల్ ఆర్ఎస్ 25 శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్స్, ఎల్టీపీస్ , రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ
అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు అనాథరైజ్డ్ లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 28 తేదీ 20.02.2025 ద్వారా ఎల్ ఆర్ ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ సమావేశంలో సబ్ రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్ తో పాటు , ఎల్టిపీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



మెదక్, ( 2025 మార్చ్ 12 ౡదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రమోద్ మాట్లాడుతూ... విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారితే భవిష్యత్తులో వారు కూడా ఉపాధ్యాయ వృత్తిని ఆదర్శంగా తీసుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిలీ మందులు సరఫరా చేసిన డీలర్ పై చర్యలు తీసుకోవాలి

భద్రాచలం, మార్చి12(ౡదయం ప్రతినిధి): చర్ల మండలంలోని గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం బుధవారం నకిలీ మొక్కజొన్న బాండ్ విత్తనాలతో మోసపోయిన తిప్పపురం, రాళ్లపురం, గిసరెల్లి, చిన్నమిడిసీలేరు, శలమాల, ఉయ్యాలమడుగు, కొత్తూరు, ఉయ్యాల మడుగు రైతులతో మాట్లాడారు. ఆదివాసి రైతులను నట్టేట ముంచిన డీలర్. వాసుబాబు, ఏజెంట్ కొప్పుల. శ్రీనివాస్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# సాగునీరు వృధా కాకుండా, రబి సాగు కు పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8, 9 కాలువలను పరిశీలణ







నల్గొండ మార్చి 12(ౡదయం ప్రతినిధి): ఎట్టి పరిస్థితులలో సాగునీరు వృధా కాకుండా, రబి సాగులో ఉన్న పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8 ,9 కాలువలను పరిశీలించారు. ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా సాగునీరు వృధా అవుతున్నట్లయితే వెంటనే నియంత్రించాలని, అవసరమున్న చోట సాగునీరు క్రమబద్ధీకరిస్తూ అందించాలని చెప్పారు. కాగా డి 8,9 ద్వారా సుమారు 36 కిలోమీటర్ల పరిధి ఉ ఒడగా, 27 వ కిలోమీటర్ల వరకు సాగునీరు ఎలా వస్తున్నదో కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ఆయకట్టు చివరి భూములకు నీరు వెళుతున్న క్రమాన్ని ఆమె పరిశీలించడమే కాకుండా, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇంకా ఎన్ని రోజులకు పంట కోతకు వస్తుందని ప్రశ్నించగా....? నెల రోజుల్లో కోతకొస్తుందని రైతులు తెలిపారు. అయితే రానున్న 20, 25 రోజులు సాగునీటిని క్రమబద్ధీకరిస్తూ అందించినట్లయితే రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బయట పడతారని, ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు సైతం పంటకాలువలను తెంపకుండా చూడాలని, నీటిని మళ్ళించవద్దని, కాలువలకు గండ్లు కొట్టవద్దని, ఒకవేళ ఎవరైనా కాలువలకు గండ్లు కొట్టి నీరు మళ్ళించుకోవడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో రైతులు పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదన్ కుమార్, వ్యవసాయ అధికారి , ఇంజనీరింగ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించాలి

## గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి

## ఐ సి డి ఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ,

## స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







నల్గొండ మార్చి 12(ౡదయం ప్రతినిధి): "దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు. ఈ పథకం కింద పనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో" దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా,
జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



మెదక్, ( 2025 మార్చ్ 12 ౡదయం ప్రతినిధి : రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... 15 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ నాయక్



కోదాడ టౌన్ మార్చి 12(ౡదయం) :కోదాడ పట్టణ సిఐగా శివశంకర్ నాయక్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# అలంపూర్ ఆలయాలపై పలు ఆరోపణలపై విచారణకు వచ్చిన దేవాదాయ అదనపు కమిషనర్ శ్రీనివాస రావు

అలంపూర్ మార్చి 12 (ౡదయం ప్రతినిధి)గత కొద్ది రోజులుగా ఆలయము పై వస్తున్న పలు ఆరోపణల అంశమై బుధ వారము నాడు దేవాదాయ శాఖ అధనపు కమీషనర్ శ్రీనివాస రావు ఆలయమునకు విచ్చేసి ఆలయ భూముల వివరాలు, పలు రకాల టెండర్ల వివరాలు, రోజువారీ డి.సి.ఆర్. వివరాలు, క్యాష్ బుక్, ప్రసాదముల సత్రం, అన్నదాన సత్రం స్టాక్ బుక్ లను, అన్నదాన విరాళములు, విరాళముల రశీదు బుక్కులను పరిశీలించారు. అలాగే అన్నదాన సత్రం నందు అన్న ప్రసాద వితరణ, ప్రసాదముల తయారీ, సత్రం నందు ప్రసాదముల నాణ్యత, పరిమాణములను, కౌంటర్లను పరిశీలన చేశారు. అనంతరం ఇట్టి నివేదికను దేవాదాయ శాఖ కమీషనర్ కి అందజేస్తామని తెలిపారు.

# మంజీరా విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే




మెదక్, ( 2025 మార్చ్ 12 ౡదయం ప్రతినిధి : మంజీరా విద్యాలయంలో బుధవారం యూకేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రీ ప్రైమరీ ముగించుకొని ప్రైమరీ స్థాయిలోకి వెళ్లడం సందర్భంగా ఈ గ్రాడ్యువేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలోనే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం నేటితరం విద్యార్థుల యొక్క అదృష్టంగా భావించడం జరిగింది. వానవి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో జరుపుకునేటువంటి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా పాఠశాలలో నిర్వహించడం జరిగింది. పిల్లలని చూసి గ్రాడ్యుయేషన్ డ్రెస్ లో తల్లిదండ్రులు వచ్చినటువంటి వాళ్ళు ఎంతో ఆనందించారు. అతిధి రాజేశ్వరి(చైల్డ్ సీనియర్ మేనేజర్ అండ్ ట్రేనర్ స్కాలరి (ప్రోగ్రాం) మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసే పనులను చూసి విద్యార్థులు నేర్చుకుంటారని, ఉపాధ్యాయులు గాని తల్లిదండ్రులు గాని వారిని చూసి ఆచరిస్తారని అందుకే చెప్పడం కంటే మనం ఆచరించి చూపించడం వారికి ఆదర్శనీయంగా ఉంటుంది, అని చెప్పారు. పిల్లలని చదువుకోమని చెప్పి తల్లిదండ్రులు టీవీ సీరియల్ చూస్తే పిల్లలు టీవీ చూడొద్దంటే ఫోన్ చూడొద్దు అని చెప్పడం తల్లిదండ్రులు అస్తమానం ఫోన్లో చూస్తుంటే, రీల్స్ చేయడం కోసం ఎంకరేజ్ చేస్తుంటే పిల్లలు ఏ విధంగా సరైన మార్గంలో వెళ్తారు చెప్పడం కంటే ఆచరించడం ఉత్తమం క్లాస్ కి టీచర్లు కూడా రోజు పిల్లల కంటే ముందుగా వచ్చి ఎందుకు ఆలస్యంగా వచ్చారని అడిగితే వారు మారుతారు కానీ టీచర్ రోజు లేటుగా వస్తే అడగడానికి అర్హులు కారు అని చెప్పడం జరిగింది. కేవలం ఐదు సంవత్సరాల వయసులోనే పిల్లలు స్టేజి మీద చక్కగా ఉపన్యసించడం జరిగింది .ఈ వయసు నుంచి స్టేజ్ ఫియర్ అనేది పోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలను ఈ డ్రెస్ లో చూడడం ఈ కార్యక్రమాన్ని చూడడం ఈ చుట్టుపక్కల ఏ పాఠశాలలో జరిగినటువంటిది మంజీర పాఠశాల వాళ్ళు నిర్వహించడం మా పిల్లలు, మా యొక్క అదృష్టంగా భావిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి,
స్వాతి, మౌనిక, మీనా ప్రజ్ఞ, శ్రీశైలం, అనిల్ శ్రీనివాస్, అమూల్యాలు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

నారాయణఖేడ్, మార్చి12(ౡదయం ప్రతినిధి): పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని.. ప్రతి ఒక్కరూ పొగాకు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని బుధవారం జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బాచేపల్లి, మాసనుపల్లిలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థకంగా గడియారం బహూకరణ

ఆందోల్, మార్చి12(ౡదయం ప్రతినిధి): జోగిపేట పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ కింద సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న నర్ర బీమ్ రాజ్ తన మాతృమూర్తి క్రీ. శే నర్ర సత్యమ్మ , నాన్న క్రీ. శే నర్ర బిక్షపతి ల వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం వారి కూమరుడు నర్ర భీమ్ రాజ్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా గోడ గడియారాన్ని ఆస్పత్రి ఆర్ఎంఓ అశోక్ కుమార్ తో పాటు సిబ్బందికి అందజేశారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి : కలెక్టర్




మెదక్, ( 2025 మార్చ్ 12 వుదయం ప్రతినిధి : బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని ఇందుకుగాను సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి డబ్ల్యూ హైమావతి, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, గిరిజన సంక్షేమ అధికారిని, నీలిమ , మెప్మా పీడీ ఇందిరా, సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య, లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళనని మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. వరకట్న, గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థ లో కూడా మహిళలకు సముచిత స్థానం ఉండేదని, సమాన పనిగంటలు సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.

ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు.

ఇందిరాగాంధీ స్టేడియంలో లో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది. ఆ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు స్వరూప హేమ భార్గవి వెంకటరమణ పద్మలత జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న ఎస్ కే యం పక్కా మోర్చను జయప్రదం చేయండి

## జిల్లా కార్యదర్శి బి యాదగిరి



నారాయణపేట టౌన్ మార్చ్ 12(వుదయం ప్రతినిధి) భారత ప్రభుత్వం రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ జాతీయ మార్కెట్ ముసాయిదా బిల్లును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మార్చ్ 5 నుండి 13 వరకు జిల్లా, రాష్ట్ర కేంద్రాలలో నిరసనగా పక్కా మోర్చా (ధర్నాలు) చేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈనెల 13న తెలంగాణ రాష్ట్ర కేంద్రంలోని ఇందిరాపార్క్ దగ్గర పక్కా మోర్చా (ధర్నా) కార్యక్రమాన్ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి రైతాంగానికి పిలుపునిచ్చారు. కరోనా సమయంలో కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను నడ్డి విరిచారని ఆయన గుర్తు చేశారు. ఈ చట్టం అమల్లోకి వస్తే రైతులు ముఖ్యంగా భారత వ్యవసాయం తీవ్రమైన నష్టానికి గురై రైతులు తమ పొలాల్లో కూలీలకు కూడా ఉపయోగపడని చట్టాలు మాకొద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాలు రాజకీయాలకతీతంగా ఒక వేదికను ఏర్పాటు చేసుకొని 2020 నవంబర్ 26 నుండి ఢిల్లీ వేదికగా లక్షలాదిమంది రైతులు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఉద్యమిస్తే భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెపుతూ చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించారు. రైతు సంఘాలు తమ ముందు ఉంచిన డిమాండ్ల సాధనకై రైతు సంఘాలతో చర్చించి స్వామినాథన్ సిఫారసుల ప్రకారంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకువస్తామని, విద్యుత్ సవరణ బిల్లు, ఉద్యమ సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలను ఆదుకుంటామని భారత ప్రభుత్వం రైతు సంఘాలకు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇట్టి హామీని అమలు చేయకపోగా మరో రూపంలో రద్దు చేసిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయుటకు దొడ్డి దారిన నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును తీసుకువచ్చారని అన్నారు.

ఇలాంటి చట్టాల ద్వారా దేశ రైతాంగం దివాలా తీస్తూ కార్పొరేట్ శక్తుల బలోపేతానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీని వెంటనే విరమించుకోవాలన్నారు. బడ్జెట్ ను పునసమీక్షించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి అన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి వెంటనే అమలు చేయాలన్నారు. పై డిమాండ్ల సాధనకు సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న పక్కా మోర్చా లో తెలంగాణ రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతాంగానికి బి యాదగిరి పిలుపునిచ్చారు.

## కందుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవం



వేంసూరు మార్చ్ 12 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని కందుకూరు అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని బుధవారం కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి ఎల్ వి వెంకటరావు మాట్లాడుతూ గురువారం రథోత్సవం , శుక్రవారం దొంగల దోపోత్సవం శనివారం శ్రీ స్వామివారి పవళింపు సేవ ఉత్సవము కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి ఎల్ వెంకటరావు తెలిపారు . అదేవిధంగా బండి పార్థసారథి సహకారంతో సత్తుపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట అప్పారెడ్డి సొసైటీ చైర్మన్ ఒగ్గు సత్యనారాయణ రెడ్డి 14 మంది సభ్యులు ప్రజల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మధు కర్ణ వెంకన్న ఉన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా కృషి చేయాలి

దేవరకొండ, మార్చి12(వుదయం ప్రతినిధి): విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చీన్యా అన్నారు. బుధవారం ఆయన పడమటిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని కర్నాటపల్లి, జిల్లాపల్లి, ఎల్లారెడ్డి బావి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల నోటుబుక్స్, వర్క్ బుక్స్, ఉపాధ్యాయ విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును గమనించి పలు సూచనలు చేశారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు

మక్తల్, మార్చి12(వుదయం ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు గ్రూప్స్ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు. వర్గీకరణ చేసి మాదిగ నిరుద్యోగులకు న్యాయం చేయాలని చెప్పారు. నాయకులు పాల్గొన్నారు.

## 33 పాఠశాలల్లో ఏఐ కార్యక్రమం అమలు

సంగారెడ్డి, మార్చి12(వుదయం ప్రతినిధి): సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏఐపై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏఐ కార్యక్రమం గురించి ఆర్పీలు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఏమో అనురాధ మాట్లాడుతూ జిల్లాలో %ఎ%33 ప్రాథమిక పాఠశాలలో ఏఐ కింద ఎంపికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఐటీయూ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

నల్లగొండ, మార్చి12(వుదయం ప్రతినిధి): కేతేపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ, గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు బుధవారం ఉదయం అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛలో అసెంబ్లీ ముట్టడికి సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా వారిని అరెస్ట్ చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ, మార్చి12(వుదయం ప్రతినిధి): మూడు రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కలీమ్ ఖాన్ ను నల్గొండ బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ జాఫర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ ద్వారా విషయం తెలుసుకున్న నల్గొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండి కలీంను ఫోన్ ద్వారా ఆయనకు ధైర్యం చెప్పడమే కాకుండా.. స్వస్థత చేకూరేందుకు అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మార్చి 13న హైదరాబాదులో జరుగు ధర్నాను జయప్రదం చేయండి.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చి 12. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చినహామీలను అమలుచేయకుండా రైతు వ్యతిరేక కార్పొరేట్ కు అనుకూల మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకున్నట్లుగా ప్రకటించి మరోసారి దొడ్డిదారిన నూతన జాతీయ మార్కెటింగ్ వ్యవసాయ విధానం పేరుతో రైతాంగానికి వ్యవసాయాన్ని దూరం చేసే విధానాలను తీవ్రతరం చేస్తూ. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు. బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టే విధానాలను కొనసాగిస్తుందని ఈ విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటు తీవ్రంగా నష్టపోతున్నారని అఖిల భారత రైతు- కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు -కార్మిక-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తు ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం పైగా రైతాంగ పోరాటాన్ని నిర్వహించిన ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఒక సంవత్సరం కాలంలో రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది. నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా రైతాంగ. కార్మిక ప్రజా ఉద్యమాలను అణిచివేయుటకు కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న 4 లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం-ఉద్యోగ భద్రత-సామాజిక భద్రత-ఎనిమిది గంటల పని దినం- ట్రేడ్ యూనియన్ హక్కుల వంటి హామీలను రద్దు చేస్తున్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. రైతాంగం అన్ని పంటలకు మద్దతుధర కల్పిస్తూవ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా జోడించి చట్టం చేయాలని రైతులకు రుణ విముక్తి చట్టం చేయాలని. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారు. వీటి అమలు కోరుతూ. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న.రైతు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాదులో ఇందిర పార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని కోరుతున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు.

# తమ్మర అభివృద్ధికి సహకరించండి.

## మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిని కలిసిన తమ్మర నాయకులు.



కోదాడ టౌన్ మార్చి 12(వుదయం) కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తమ్మరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని తమ్మర అఖిలపక్ష నాయకులు బుధవారం హైదరాబాదులో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రధానంగా నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తమ్మర పిఎసిఎస్ ను కోదాడలో కలపడం వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోదాడ నుంచి తొలగించి తమ్మరలో కొనసాగే విధంగా చూడాలన్నారు. రెండవ భద్రాద్రిగా పేరుందిన తమ్మర రామాలయం కళ్యాణమండపం నిర్మించి, కోనేరును పునరుద్ధరించాలన్నారు. డ్రైనేజీలు,సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని కోరారు. అనంతరం సీతారామచంద్ర స్వామి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సామినేని నరేష్, బొల్లు ప్రసాద్, కనగల రాధాకృష్ణ, కనగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు



మార్చి 12 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో మున్నూరు కాపు. సంగం మండల అధ్యక్షుడు మేకల వెంకన్న ఇంటి ఆవరణలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా మున్నూరు కాపు పెద్దలు పువ్వాల మంగపతి మాట్లాడుతూ కొనదేవయ్య పటేల్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజుల్లో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆయన వర్ధిల్లాలని అదేవిధంగా రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు . పుష్పాల చంద్రరావు. పువాల శ్రీను. పుష్ప హనుమంతు. పువాలలితారావు. పుష్పాల సాయి. శ్రీరాముల నాగేశ్వరరావు. సెనగపాటి సుదర్శనం. పసుపులేటి గణపతి.

తాటికొండ ప్రవీణ్. ఉమేష్. మిరియాల సీతారాములు. ము కెర వెంకన్న. పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వెంగళరావు ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు లో నిర్లక్ష్యం: మాజీ మంత్రి జలగం ప్రసాదరావు





చంద్రుగొండ,మార్చి 12 ( వుదయం ప్రతినిధి ): మండల పరిధిలోని 8 గ్రామాలకు ప్రధాన సాగునీటి వనరైన వెంగళరావుసాగర్ ప్రాజెక్టు అలుగు నిర్మాణానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఆరోపించారు. బుధవారం సీతాయిగూడెం శివారులోని వెంగళరావు ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ఆయకట్టు రైతుల తో మాట్లాడి ప్రాజెక్టు పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు అలుగు ధ్వంసమై పదేళ్ళు గడిచినా నేటికీ నిధుల మంజూరు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయన్నారు. ఈ నెల 17 సెంట్రల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటిసారని తెలిపారు. చంద్రుగొండ మండలంలోని వెంగళరావుసాగర్ ప్రాజెక్టు, ములకలపల్లి మండలంలోని జగన్నాధపురంలో పోడురైతుల తో సమావేశం, అశ్వారవుపేట లోని పెద్ద ప్రాజెక్టు పరిశీలిస్తారని తెలిపారు. అలుగు నిర్మాణానకి ప్రతిపాదనలు తయారు చేసి సెంట్రల్ ఫండ్స్ మంజూరు కు కృషి చేస్తారని తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ శాఖ డీఈ కృష్ణ, బీఆర్ఎస్ మండల నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, దారా బాబు,మేడా మోహన్ రావు,నల్లమోతు వెంకటనారాయణ,ఎండీ పటేల్ ,సిపిఎం పార్టీ నాయకులు బొర్రా కేశవరావు, గ్రామస్తులు ఓరుగంటి రాములు, పొండ్ల అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగల భర్తీ నిలిపి వేయాలి





సంగెం మార్చి12(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం సమీపంలో బుధవారం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ పాల్గొని దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయంత వరకు అన్ని ఉద్యోగం నోటిఫికేషన్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా ఆరు పెరగని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాజీ జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడి గా వర్గీకరించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి మాదిగల పట్ల కపట ప్రేమ చూపుతూ ఒకపక్క ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉంటున్నామని మాయమాటలు చెబుతూ మరోపక్క వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను చేయడం సిగ్గుచేటు మొన్న డీఎస్సీ ఫలితాలలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మోసం చేయడం జరిగింది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణనను అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని చెప్పుతూనే డీఎస్సీ, గ్రూప్ 1,గ్రూప్ 2 గ్రూప్ 3 హెచ్ డబ్ల్యు ఓ మొదలగు ఉద్యోగాల ఫలితాలను విడుదల చేసి మాదిగ ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులుగా వర్గీకరణ చేసి జనాభా తమాషా ప్రకారం బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ, నార్లవాయి గ్రామ మాజీ సర్పంచ్ కోడూరి రమేష్ మాదిగ, మండల నాయకులు చిర్ర గణేష్ మాదిగ,చిర్ర కృష్ణ, రాకేష్, శ్రీకాంత్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



సంగారెడ్డి జిల్లా (మార్చ్ 12) వుదయం దినపత్రిక జహీరాబాద్ తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి బిల్లులు చెల్లించకపోవడంతో ఈ రోజు రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా లితట్టు నారాయణ మాట్లాడులితూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు .

పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న లిజహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి డి)లి లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం

## తుంగతుర్తి నియోజకవర్గ ఫైల్

**గ్రూప్స్ ఫలితాలను నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుల.. "రిలే నిరహార దీక్ష"**
**ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**
**శాలిగౌరారం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రిలే నిరాహార దీక్ష**
**ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఫలితాలను ఆపాలి**



తుంగతుర్తి /శాలిగౌరారం, మార్చి 12, (వుదయం ప్రతినిధి):ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయొద్దని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నాడు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను బోడ సునీల్ మాదిగ ప్రారంభించారు. అనంతరం సునీల్ మాదిగ మాట్లాడుతూ..గత సంవత్సరం ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్టాలు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అవకాశం ఉందని చెప్పిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పినాడు. కానీ.. నేడు చట్టం అమలు చేయకుండా గ్రూప్స్ ఉద్యోగ ఫలితాల ప్రకటనతో మాదిగలను మోసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రూప్ 1,2లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను వెంటనే వాయిదా వేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు బట్ట శ్రీను,బట్ట సైదులు, బాకీ వెంకన్న, మాగీ నాగయ్య,బొడ్డు నాగరాజు, దుపెల్లి అశోక్, వేముల శ్రీకాంత్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, బట్ట రఘు,తాటిపాముల జనర్దన్, జింక మధు, గద్దల నగేష్, బట్ట కిరణ్, బట్ట గణేష్, బట్ట అనిల్, బట్ట నరసింహ, ఈదుల నాగేష్, ఉడుగు నరేష్, మాగి వెంకటేష్, పెండెల ప్రశాంత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కమిషనర్ కు వినతి

- కార్పొరేటర్ మరపల్ల రవి



వరంగల్, మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ జిల్లా కరీమాబాదులోని 40 డివిజన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు నిధులు మంజూరు చేయాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గారికి కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రధాన కార్యాలయంలో బుధవారం రోజున వినతిపత్రం ఇవ్వనైనది. డివిజన్ లో కొత్తగా వెలుస్తున్న కాలనీ లలో కరెంటు స్తంభాలు లేక కొన్ని కరెంటు స్తంభాలకు లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివిజన్ లో నూతనంగా 25 కరెంటు స్తంభాలు 40 విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని డివిజన్ లో ఉన్న ముకుంద లేఅవుట్ పార్కు లో ప్రజలు నడవడానికి వాకింగ్ ట్రాక్ లేదని ఓపెన్ జిమ్ చిన్నపిల్లలు ఆడుకోవడానికి పరికరములు లేవని మంకీ ఫుడ్ కోర్టు లో వాకింగ్ ట్రాక్ వాల్స్ దెబ్బతిన్నవని దానివలన నీరు వృధా అవుతుందని గేటు ఎత్తు పెంచాలని నగరంలో నేడు వేసవి కాలంలో ఎండలు విపరీతంగా ఉన్నాయని బాటసారుల దాహార్తి తీర్చడానికి చలి వేంద్రం లు ఏర్పాటు చేయాలని నీరు రాని ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయాలని కమిషనర్ గారిని మరుపల్ల రవి గారు కోరగా కమిషనర్ గారు స్పందించి సంబంధిత అధికారులకు తెలియపరస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## తాజుద్దీన్ నిబద్ధతతో నిజాయితీగా సేవలందించారు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం ప్రతినిధి) : తాజుద్దీన్ నిబద్ధతతో నిజాయితీగా సేవలందించి శాఖ పరంగా స్థానికంగా మంచి పేరు సంపాదించుకున్నారని మహాదేవపూర్ మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ అన్నారు మహాదేవపూర్ మండల పంచాయతీరాజ్ శాఖలో డ్రైవర్ గా విధులు నిర్వహించే తాజోద్దీన్ బుధవారం పదవి విరమణ పొందారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ కార్యాలయావరణలో పదవి విరమణ ఆత్మీయ వీడుకోలు సభ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో డ్రైవర్గా విధులు నిర్వహించిన తాజుద్దీన్ నిబద్ధతతో నిజాయితీగా చిత్తశుద్ధితో విధులు నిర్వహించి శాఖలోని అధికార యంత్రాంగం వద్ద తనకంటూ ప్రత్యేకతను దక్కించుకున్నారని అన్నారు మహాదేవపూర్, ఉమ్మడి మండలం తో పాటు మహాముత్తారం మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు లేని సమయంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి అభివృద్ధి పనులు జరిగినప్పుడు అధికారులను వాహనంలో సురక్షితంగా తీసుకు వెళ్లేవారు అని అన్నారు గతంలో పట్టణ ప్రాంతాల నుండి ఈ ప్రాంతంలో విధులు నిర్వహించడానికి వచ్చిన అధికారులకు అట్టవి ప్రాంతమని భయం ఉండేదని అలాంటి సమయంలో తాజోద్దీన్ అధికారులకు ధైర్యంగా ఉంటూ అటవీ ప్రాంతంలో కొనసాగే నిర్మాణ పనులను పరిశీలించడానికి అధికారులను సురక్షితంగా తీసుకువెళ్లే వారిని అన్నారు తాజుద్దీన్ సేవలు మరువలేనివి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు అధికారులు తాజుద్దీన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల. ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



ఖానాపురం మార్చి 12 వుదయం ప్రతినిధి. మండలంలోని మంగళవారిపేట ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యను బోధించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులైన విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నీలం అరుణ, అలువాల బిక్షపతి , ఆంగోతు హుస్సేన్, యాప రంజిత్ తోపాటు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు ఎంఈఓగా గూగులోతు సిరి, ప్రధానోపాధ్యాయులుగా భూక్య శ్రావణి, ఉపాధ్యాయులు వైష్ణవి, నిహారిక, యమున, రష్మీ, శ్రీచంద్ర, శ్రేయస్లీ, శివ, షారుణ్, పావుల్, విష్ణువర్ధన్, ప్రణీత్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య స్వామి ఆలయంలో ఘనంగా బండారు ఉత్సవాలు



నారాయణపేట టౌన్ మార్చ్ 12(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో వెలసిన మల్లయ్య స్వామి ఆలయంలో బండారు ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు కురువ యాదవ సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తెల్లవారుజామున ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉదయం నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలలో మల్లయ్య స్వామి ఆశీస్సులు తమ కుటుంబాలకు ఉండాలని, అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ బండారు చల్లుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.

## శ్రీగిరి సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న లోక పాండు దేవిక దంపతులు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 12 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం రఘునాథపురం వాసులు, దాత లోక పాండు దేవిక దంపతులు దర్శించుకుని శ్రీస్వామి వారికి అమ్మవార్లకు అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మనోజ్ కుమార్ ఆచార్యులు లోక పాండు దేవిక పుణ్య దంపతులను శ్రీ స్వామి వారి శేష వస్త్రం గజమాలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శ్రీ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా లోక పాండు దేవిక దంపతులు దేవస్థానం కు ప్రసాదం డొప్పలు బ్యాగును సమర్పణ చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కుంభాల ఎల్లారెడ్డి అభినందించారు

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించిన ఆలయ ట్రస్ట్ సభ్యులకు సత్కారం.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 12 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రేణికుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రధమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరు రోజులపాటు ఘనంగా సాంప్రదాయంగా నిర్వహించిన ట్రస్ట్ సభ్యులను రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. మొదటగా ఆలయంలోని సకల దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్టు సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్, ఉప్పల రమేష్, నంగునూరు సోమయ్య తదితరులు ఉన్నారు.

## సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 12 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని బుధవారం తెల్లవారుజామున రాజపేట పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ముట్టడికి బయలుదేరకుండా గుంటి మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని అరెస్టు వల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలోమూడో రోజుకు చేరుకున్న రిలే నిరసన దీక్ష.



మార్చి 12 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి ఆదేశాల మేరకు టేకుమట్ల మండల కేంద్రంలో నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందని రామ్ రామచంద్ర అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. అని అన్నారు.ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ ను అమలు చేయుటకై అసెంబ్లీలో మాట్లాడవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ముఖ్యఅతిథి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ. జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండల కేంద్రం లో మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నుండి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ గారు ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా తామాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ బేడే బుడిగ జంగం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండలం ఉపాధ్యక్షులు మచ్చ పైడి మాదిగ మరియు మచ్చ సర్వోత్తమ్ ఎలుకటి సదయ్య జీడి రాజు జీడి చిరంజీవి ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల విద్యార్థి నాయకులు తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు. ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల హక్కులను కాలరస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్ యాదవ్.




మార్చి 12 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు గ్రామల అభివృద్ధికై, గ్రామంలోని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి, అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం, స్మశాన వాటికల నిర్మాణం, ప్రజల నీటి సౌకర్యంకై పైపుల లీకేజీ నిర్వహణ కోసం, కాలిపోయిన మోటార్ల కోసం, నూతన గ్రామపంచాయితీ భావన నిర్మాణం కోసం, చెత్త సేకరణకై ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు కోసం, అంతేకాకుండా వివిధ రూపాల్లో డబ్బులు వెచ్చించి, అప్పుల బాధలో పడిపోయిన సర్పంచులను బైండోవర్ పేరుతో ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించి రాజ్యాంగం కల్పించిన హక్కులను పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది అని అన్నారు, అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న దశలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చిన నేపథ్యంలో టేకుమట్ల మండలంలోని సర్పంచులను స్థానిక పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ల పై రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి, వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తాజా మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను మరియు బకాయి పడ్డ బిల్లులను చెల్లించడంలో పూర్తి అలసత్వం చూపిస్తున్నది అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ తీరు ఎలా ఉందంటే ఎన్నిసార్లు సర్పంచులు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తే అన్నిసార్లు నిర్బంధిస్తూ సర్పంచులను ఆర్థికంగా నష్టపోయే విధంగా, అలాగే నష్టపోయిన సర్పంచులు ఆత్మహత్య చేసుకునే విధంగా వారి చర్య ఉన్నదని, ఇప్పటికైనా గ్రామ ప్రజల కోసం గ్రామాల అభివృద్ధికై చేసిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు, బైండోవర్ చేసిన వారిలో ఏంపెడు మాజీ సర్పంచ్ కోలీపాక రాజయ్య దుబ్యాల మాజీ సర్పంచ్ బిలకంటి ఉమేందర్రావు, రాఘవరెడ్డి పేట మాజీ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు,

## ఏఎమ్మార్ ఖర్చు చేసి సియస్ఆర్ నిధుల పై విచారణ చేయాలి.

**ఏఎమ్మార్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సపరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి.**
**ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.**
**డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.**
**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ సియస్ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫౌండ్) నిధుల ఖర్చుల వివరాలను వెల్లడించకుండా ఏఎమ్మార్ అధికారులే తమ ఇష్టానుసారంగా వాడుకుంటు భూ నిర్వాసిత గ్రామల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా నిధులు కాజేస్తున్న ఏఎమ్మార్ సంస్థ పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎమ్మార్ వైద్య సిబ్బందితో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మందులకు ప్రైవేటు బిల్లులతో పెద్ద ఎత్తున సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రితో సంబంధం లేకుండా ఏఎమ్మార్ కంపెనీ సపరేట్ డీస్పెన్సరీ ఏర్పాటు చేసుకుని వైద్య సేవలు అందించాలని కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు జిల్లా వైద్యాధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ దావాఖానలో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు. అలాగే మండలంలో సియస్ఆర్ నిధులతో తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల చిన్నతూండ్ల తదతర గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తప్పుడు బిల్లులతో నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఓసిపి కి 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న నివాస గృహాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఓసిపి వెదజల్లే దుమ్ము ధూళి, కాలుష్యం కారణంగా అనేక మంది నిర్వాసితులు దగ్గు, దమ్ము తదతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డేంజర్ జోన్ గృహాల సేకరణకు చర్యలు తీసుకుని నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి. దారకొండ శంకర్. మినుగు నగేష్. రాగం విజయ్ కుమార్. పోలోజి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

## కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ మార్చి 12 (వు దయం ప్రతినిధి) ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన జంగిలి ఈదమయ్య. ఈదులపల్లి సాయమ్మ. కుటుంబాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. . జంగిలి ఈదమయ్య కుటుంబానికి 10000 ఈదులపల్లి సాయమ్మ కుటుంబానికి 5000. వారి కుటుంబ సభ్యులకు ఆధర్య పడద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు .బి ఆర్ ఎస్ పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయ. మాజీ సర్పంచ్. ఎల్ ఎన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. చల్ల మధుసూదన్ రెడ్డి. మండల %దీ=ూ% పార్టీ యువనాయకుడు జంగిలి ఆనంద్. శేఖర్ ముదిరాజ్. ఈదులపల్లి జగన్. జోగు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




గద్వాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసిల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటీసిలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడు తోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచు కోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతం గా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరాగాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళ ఉద్యోగినులకు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి: తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంత రావు



మధిర,మార్చి12(వుదయం ప్రతినిధి) రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. బుధవారం మదుపల్లి సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం మూడో మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్టుబడులతో రైతులకు కనీస గిట్టుబాటు ధర అందకపోవడంతో నష్టాల్లో కూరుకుపోయి రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఢిల్లీలో నిర్వహించిన రైతు పోరాటమే ఉదాహరణ అన్నారు నల్ల చట్టాలను అమలు చేయకుండా రైతుల పోరాటాల ద్వారా నిలిపివేయగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు ఎంఏ రహీం, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షకు బీసీ సంఘాల నాయకుల సంపూర్ణ మద్దతు




జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరాహార దీక్షకు బుధవారం బీసీ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు నిరాహార దీక్ష శిబిరంలో సంఘీభావం తెలిపిన అనంతరం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గడ్డం స్వామి మాట్లాడుతూ మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి చొరవ చూపాలని వర్గీకరణ అయ్యేవరకు నియమకాలు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు అదే క్రమంలో యాదవ సంఘం మండల నాయకుడు పిడుగు బాపు మాట్లాడుతూ మాదిగలు గత 30 సంవత్సరాలుగా పోరాడుతున్నారని వాటి ఫలితాలు దక్కకుండా ప్రభుత్వం నియమాకాలు విడుదల చేయడం సరైనది కాదని ప్రభుత్వం పునరాలోచించి వర్గీకరణ అయ్యేవరకు నియామకాలని నిలిపివేలని డిమాండ్ చేశారు ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పై వివక్ష చూపుతుందని ఇచ్చిన మాట తప్పి ముఖ్యమంత్రి రేవంత రెడ్డి బాధ్యత రహితంగా వ్యవహరించడం చాలా దుర్మార్గమైన చర్య అని వర్గీకరణ బిల్లును ఆమోదింప జేసిన తర్వాతేనే నియామకాలు చేపట్టాలని అలా కాకపోతే రాష్ట్ర అగ్నిగుండం అయితది మాదిగల ఆగ్రహానికి గురి కావద్దని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి మల్లేష్ చింతకుంట్ల సదానందం కొలుగూరి శ్రీకాంత్ లింగాల సుశాంత్ చింతకుంట్ల సాయి తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం ప్రతినిధి) మహాముత్తారం మండలం కోర్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతయి అని విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడంలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో వారిని ఎలా క్రమశిక్షణలో ఉంచాలో అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని వివిధ విషయాల పట్ల ఏకాగ్రతను పెంపొందించుకుంటారని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణ మోహన్, మీన సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, ఉమా తదితరులు పాల్గొన్నారు

## చదువుతోపాటు క్రీడలు కూడా ఓ భాగమే జిల్లా క్రీడా అధ్యక్షులు గోపాల్



నారాయణపేట టౌన్ మార్చ్ 12(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఓ భాగమే అని జిల్లా క్రీడా అధ్యక్షులు గోపాల్ అన్నారు. స్థానిక స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే గాయత్రి నల్గొండలో నిర్వహించిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ లో ద్వితీయ బహుమతి, నేషనల్ సైక్లింగ్ 20 కిలోమీటర్ల పోటీలో నాలుగో స్థానం సాధించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధ్యక్షులు గోపాల్ ఘనంగా సన్మానించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని ఆయన రేపునిచ్చారు అంతేకాక మానసిక ఉల్లాసానికి సైతం క్రీడలు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని కే గాయత్రీ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పద్మ,అధ్యాపకులు నర్సిరెడ్డి,అర్జున్, గనప శ్రీనివాస్, రాజశేఖర్ లతోపాటు తదితరులు విద్యార్థినీని అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి



కల్వకుర్తి మార్చి 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ సోదరుని వివాహ వేడుక లు కల్వకుర్తి పట్టణంలో కెసిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు వివాహ మహోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వేడుకల్లో ప్రజా ప్రధినిధులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , పుల్లయ్య, రామస్వామి, తో పాటు పలువురు పాల్గొన్నారు

## బోయాలను ఎస్టిలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి మండల బోయ సంఘం నాయకులు శివ



నారాయణపేట టౌన్ మార్చ్ 12(వుదయం ప్రతినిధి) అణగారిన కులం అయిన బొయాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మండల బోయ సంఘం నాయకులు జాలాల్ పూర్ మాజీ సర్పంచ్ శివప్ప కోరారు. బొయలను అన్ని ప్రభుత్వా లు నిర్లక్ష్యం చేశాయని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కులగణన గొప్పగా చేశామని చెబుతున్నదని కులాల ప్రాతిపదికన బోయ లను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరా రు.ఎందుకంటే బో యాలను ఇతర రాష్ట్రాలు ఇప్పటికే ఎస్టీ లుగా గుర్తించాయనీ సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాగా పాలమూరు ఎంపి.డికె.అరుణ పార్లమెంట్ లో బోయలను ఎస్టీ లో చేర్చా లని పార్లమెంటు దృష్టికి తీసుకురావడం హర్షణీయం అని ఎంపికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయ సంఘం నాయకులు భింశప్ప ,చిన్న బైరప్ప,నార్శప్ప పాల్గొన్నారు.

# చికిత్స కోసం బాధితురాలికి ఆర్థిక సహాయం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం ప్రతినిధి) చికిత్స కోసం బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు జయశంకర్ భూపాలపల్లి వాకర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు భూపాలపల్లి ఎల్బీనగర్ కు చెందిన చిన్నారి కాసిపేట అక్షిత కు గతంలో 50 శాతం అగ్ని ప్రమాదంలో కాళీ రెండు కాళు అతుక్క పోవడం జరిగిందని నిరుపేద పేద కుటుంబానికి చెందిన అక్షయ.కు ఒక కాలు ఒక శస్త్ర చికిత్స చేశారు మరియు రెండో కాలు శస్త్ర చికిత్స చేయుటకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న. బాధితురాలైన అక్షయ కు భూపాలపల్లి జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 మంది దాతలు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు అసోసియేషన్ అధ్యక్షులు రోడ్డ రవీందర్ ఆధ్వర్యంలో అక్షయ తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ రాజిరెడ్డి మూర్తి రాజు రవీందర్ తోపాటు పలువురు ఆర్థిక సాయం చేసిన దాతలు హాజరైనారు

# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి



హనుమకొండ, మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్లోబల్ హోప్ చాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యు ఓ) జయంతి అన్నారు. గ్లోబల్ హోప్ చాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాధలకు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యో చ్యోల్ కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారు అని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**మూడవరోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఏకు శంకర్.**



పరకాల మార్చి 12 (వుదయం ప్రతినిధి): మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పరకాల పట్టణ కేంద్రంలో మూడవరోజు రిలే నిరాహార దీక్షలనుకొనసాగిస్తున్న ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ ఆధ్వర్యంలో మంగళపల్లి రాజు మాదిగ బొచ్చు శ్రీనివాస్ మాదిగ చెరుకు వేణు మాదిగ తిక్క రాజు మాదిగ కొయ్యడజశ్వంత్ మాదిగ బొచ్చు బాబు మాదిగ దీక్షలో పాల్గొన్నారు. మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఎస్సి వర్గీకరణను ఏ బి సి డి లుగా వర్గీకరించిన తర్వాతనే నూతన ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన ఐదు నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేసి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉద్యోగాలు వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కఏ కుశంకర్ మాదిగ కోరారు.

# గూడ్స్ వాహనాలలో ప్రయాణికులను తరలించరాదు



గద్వాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో గత కొంతకాలం నుంచి అధిక ప్యాసింజర్ తో వాహనాలు నడుస్తున్నాయని కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి. దీంతో వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు ఎంవిఐ రాములు తెలిపారు. వ్యవసాయ కూలీలను కొన్ని గూడ్స్ వాహనాలు కెపాసిటీకి మించి నడుపుతున్నారని, ఈ మధ్యకాలంలో ప్రైవేటు వాహన యజమానులు డబ్బుల ఆశతో కూలీల ప్రాణాలతో చెలగాడ మారుతున్నారని తెలిపారు. కెపాసిటీకి మించి ప్యాసింజర్ ను తీసుకపోవడం వల్ల చాలా రకాల ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థాయికి మించి ప్యాసింజర్లను తీసుకోరాదని అది చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ మధ్యకాలంలో అధిక సంఖ్యలో గూడ్స్ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని చాలా వాహనాలు ఫిట్నెస్ లేకుండా పర్మిషన్లు లేకుండా, ఏ ఇతర డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలను నడుపుతున్నారని ఇది చట్ట విరుద్ధం అని అన్నారు. అందుకొరకు మేము స్పెషల్ డ్రైవ్ ను పెట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని అధిక ప్యాసింజర్ తో వెళ్తున్న వాహనాలను సీజ్ చేయటానికి కూడా వెనకాడమని రవాణా శాఖ అధికారి టివి రావు ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం సుమారు 12 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు అన్నారు.

# చిట్టి దేవేందర్ రెడ్డికి పితృ వియోగం



మార్చ్ 12 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రామ్ రెడ్డి బుధవారం రోజు కన్నుమూశారు. అనారోగ్యం పాలైన రాంరెడ్డి నీ గత నాలుగు రోజుల క్రింద హైదరాబాదులోని ఓ ప్రైవేటు దావఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం నాడు తుది శ్వాస విడిచాడు. మరణ వార్తను తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్ది పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి తో పాటు పలు జిల్లాల డిసీసీబీ చైర్మన్లు, పలు మండల, గ్రామాల నాయకులు రామ్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి దేవేందర్ రెడ్డిని ఓదార్చారు . అనంతరం బంధువులు, గ్రామానికి చెందిన ప్రజలు వందలాదిగా తరలిరాగా సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ముగించారు కుటుంబికులు.



# బిజినెస్






## ముఖేష్ అంబానీతో చేతులు కలిపిన ఎలోన్ మస్క్..

ఎలోన్ మస్క్ తన స్టార్‌లింక్ సేవను ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ద్వారా భారతదేశంలో విస్తరించాలని యోచిస్తున్నాడు. ఎయిర్‌టెల్ తర్వాత, ఇప్పుడు స్టార్‌లింక్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోతో చేతులు కలిపింది. స్టార్‌లింక్ భారతదేశంలోకి ప్రవేశించడం వల్ల మీరు ఎలా ప్రయోజనం పొందుతారు? ఎలోన్ మస్క్ భారతదేశంలోకి ప్రవేశించడానికి కొత్త మార్గాలను అన్వేషించడం ప్రారంభించాడు. అతను తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తున్నట్లు కనిపిస్తోంది. టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, ఇప్పుడు ఎలోన్ మస్క్ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సర్వీస్ స్టార్‌లింక్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోతో చేతులు కలిపింది. ఎలోన్ మస్క్ చాలా కాలంగా తన ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సర్వీస్ స్టార్‌లింక్‌ను భారతదేశంలో ప్రారంభించాలని కోరుకుంటున్నాడు. ఇప్పుడు ఎయిర్‌టెల్, జియోతో చేతులు కలిపిన తర్వాత, అతని కల నెరవేరుతున్నట్లు కనిపిస్తోంది. రిలయన్స్ జియో మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ Xలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా స్టార్‌లింక్‌తో ఈ ఒప్పందం గురించి సమాచారాన్ని అందించింది. ఎలోన్ మస్క్ స్టార్‌లింక్ కంపెనీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకుంది. అయితే స్టార్‌లింక్ భారతదేశంలో సేవలను ప్రారంభించడానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు. కంపెనీకి ఇంకా కొన్ని అనుమతులు రాకపోవడం దీనికి కారణం. అయితే, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోతో ఈ స్టార్‌లింక్ ఒప్పందం వల్ల మీరు ఎలా ప్రయోజనం పొందుతారు? మీరు కూడా అదే ఆలోచిస్తున్నారు. సరియైనదా? స్టార్‌లింక్‌లో వేలాది తక్కువ భూమి కక్ష్య ఉపగ్రహాలు ఉన్నాయి. ఈ ఉపగ్రహాలు లేజర్ లింక్ ద్వారా ఒకదానికొకటి కనెక్ట్ అవుతాయి ఇది డేటాను వేగంగా ప్రసారం చేస్తుంది. ఈ డేటా వేగంగా ప్రసారం అయితే, ఇకపై హై స్పీడ్ ఇంటర్నెట్ ప్రయోజనాన్ని పొందుతారు. స్టార్‌లింక్ సేవను ఉపయోగించడానికి, ఒక చిన్న పరికరాన్ని ఇన్‌స్టాల్ చేయాలి. దీనిని స్టార్‌లింక్ టెర్మినల్ అని కూడా పిలుస్తారు. ఈ పరికరాన్ని సెటప్ చేసిన తర్వాత, పరికరం ఉపగ్రహం నుండి సంకేతాలను స్వీకరించడం ప్రారంభిస్తుంది. ఇది ప్రజలకు వేగవంతమైన ఇంటర్నెట్‌ను అందిస్తుంది. స్టార్‌లింక్‌ను ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ అభివృద్ధి చేసింది. స్టార్‌లింక్ ద్వారా ప్రజలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడానికి, కంపెనీ ఎలాంటి టవర్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు. స్టార్‌లింక్ ఉద్దేశ్యం హై స్పీడ్ ఇంటర్నెట్ అందించడం.

## ఐపీఓ బాటలో ఏథర్ ఎనర్జీ..

### వచ్చే నెలలోనే ప్రారంభం..?

ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ తన అత్యుత్తమ కంపల్సరీ కన్వర్టిబుల్ ప్రిఫరెన్స్ షేర్లను (సీసీపీఎస్) ఈక్విటీగా మార్చింది. ఈ చర్యలతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఓ వైపు గణనీయమైన అడుగు వేసినట్లు అయ్యిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ ఏప్రిల్‌లో ప్రారంభించే మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల యాక్సెస్ చేసిన కంపెనీల రిజిస్ట్రార్ (ఆర్‌ఓసీ) ఫైలింగ్ ప్రకారం కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 8, 2025న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రూ.1.73 కోట్లకు పైగా బకాయి ఉన్న సీసీపీఎస్‌లను రూ.24.04 కోట్ల పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లుగా మార్చడానికి ఆమోదం తెలిపింది. ఒక్కొక్కటి కేవలం రూ.1 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఈ షేర్లు, ప్రస్తుత ఈక్విటీ షేర్లతో సమానంగా ఉంటాయి. సీసీపీఎస్ అనేవి ఒక రకమైన ప్రిఫరెన్స్ షేర్లు, వీటిని ఒక నిర్దిష్ట వ్యవధి తర్వాత లేదా కొన్ని సంఘటనలు జరిగిన తర్వాత ఈక్విటీ షేర్లుగా మార్చాలి. మార్చిన సీసీపీఎస్‌లలో కాలక్రమేణా జారీ చేసిన బహుళ సిరీస్‌లు ఉన్నాయి. అవి సిరీస్ సీడ్ (ఒకటి నుంచి నాలుగు), సిరీస్ ఏ నుంచి జీ, బోనస్ సీసీపీఎస్ వంటి అదనపు సిరీస్‌లు, వివిధ ఈ క్లాసెస్ (ఈ, ఈ1, ఈ2)గా ఉంటాయని నిపుణ్నుల వెల్లడిస్తున్నారు. సెబీ ఇష్యూ ఆఫ్ క్యాపిటల్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్ (ఐసీడీఆర్) నిబంధనల ప్రకారం మార్కెట్ రెగ్యులేటర్‌కు రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పీ) దాఖలు చేయడానికి ముందు అన్ని సీసీపీఎస్‌లను ఈక్విటీగా మార్చాలి. ఏథర్ ఎనర్జీ తన బకాయి ఉన్న సీసీపీఎస్‌లను ఈక్విటీగా మార్చాలనే నిర్ణయం, కంపెనీ తన పబ్లిక్ ఇష్యూ వైపు వేగంగా పురోగమిస్తోందని సూచిస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించే మొదటి వాటిలో ఒకటి కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో మహారాష్ట్రలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి, రుణ తగ్గింపునకు నిధులను సేకరించడానికి ఏథర్ ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్పీ) ప్రకారం ఐపీఓలో రూ. 3,100 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ, ప్రమోటర్లు, పెట్టుబడిదారుల ద్వారా 2.2 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ కలయిక ఉంటుంది. ఏథర్ ఎనర్జీ ఐపీఓను ప్రారంభిస్తే గత ఏడాది ఆగస్టులో భవిష్ అగర్వాల్‌కు చెందిన ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ రూ.6,145 కోట్ల ఐపీఓను విడుదల చేసిన తర్వాత పబ్లిక్‌గా విక్రయించబడుతున్న రెండవ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అవుతుంది. 20 సంవత్సరాలకు పైగా దేశంలో ఒక ఆటోమేకర్ చేసిన మొదటి ఇష్యూ కూడా ఇదే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఓలా ఎలక్ట్రిక్‌కు సంబంధించిన ఐపీఓలో రూ. 5,500 కోట్ల తాజా ఇష్యూ, 8.4 కోట్ల షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి.




## ఈపీఎఫ్ చందాదారులకు అలెర్ట్..

### ఆ నిబంధనల్లో కీలక మార్పులు

వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల కోసం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అనే ఉద్యోగ విరమణ పథకం అమలవుతున్న విషయం తెలిసిందే. ఉద్యోగి జీతం నుంచి ప్రతి నెలా కొంత మొత్తాన్ని మినహాయించి దీనిలో జమ చేస్తారు. అంతే మొత్తాన్ని యాజమాన్యం కూడా అందిస్తుంది. తద్వారా ఆ ఉద్యోగి విరమణ సమయానికి పెద్ద మొత్తం పోగవుతుంది. అతడి భవిష్యత్తు జీవితానికి ఆర్థిక భరోసా లభిస్తుంది. అయితే అనుకోని సందర్భంలో ఆ ఉద్యోగి మరణిస్తే అతడికి కుటుంబానికి అండగా ఉండడం కోసం ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ స్కీమ్ (ఈడీఎల్ఐ) కూడా దానిలో కలిసే ఉంటుంది. ఇటీవల జరిగిన సమావేశంలో ఈడీఎల్ఐ పథకంలో నూతన మార్పులు తీసుకువచ్చారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ వో) లోని సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీ (సీబీటీ)ల సమావేశం ఈ ఏడాది ఫిబ్రవరి 25న జరిగింది. ఈ సందర్భంగా ఈడీఎల్ఐ పథకంలో కొన్ని మార్పులను ప్రకటించారు. కార్మికుడు లేదా ఉద్యోగి మరణించినప్పుడు అతడి కుటుంబ సభ్యులకు మరింత ప్రయోజనం కలిగించడం ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం. తద్వారా వేలాది కుటుంబాలకు మేలు జరుగుతుంది. ఈపీఎఫ్ పథకంలో సభ్యుడిగా చేరి, ఏడాదిలోపు మరణించిన ఉద్యోగి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చాలని నిర్ణయించారు.

దీని ద్వారా కొత్తగా పథకంలో చేరిన సభ్యుడు ఏడాదిలో మరణిస్తే.. అతడి కుటుంబానికి ఈడీఎల్ఐ ప్రయోజనాన్ని వర్తింపజేస్తారు. తద్వారా ఆ కుటుంబానికి రూ.50 వేల సాయం అందుతుంది. దీనివల్ల ఏటా సుమారు 5 వేల కంటే ఎక్కువ కుటుంబాలకు ఉపయోగం కలుగుతుంది. ఈఎల్ డీఐ పథకం ప్రయోజనాలను పొందటానికి గతంలో నిబంధనలు కొంచెం కఠిన తరంగా ఉండేవి. చందా చెల్లించని కాలం తర్వాత ఈపీఎఫ్ సభ్యుడు మరణిస్తే క్లెయిమ్ ను తిరస్కరించేవారు. వీటిని యాక్టివ్ సర్వీస్ వెలువల జరిగినట్టు నిర్ధారణ చ్టేసేవారు. దీని వల్ల కుటుంబాలు ఈఎల్ డీఐ స్కీమ్ ద్వారా రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షల ప్రయోజనం పొందలేకపోయేవారు. ఇటీవల జరిగిన సమావేశంలో ఈ నిబంధనను సడలించారు.




## ఎఫ్‌డీలపై అధిక వడ్డీరేటు కావాలా..?




వివిధ బ్యాంకులలో అమలువుతున్న ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలపై ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతారు. ఎలాంటి రిస్క్ లేకుండా నిర్ణీత కాలానికి వడ్డీని అందించే ఆ పథకాలలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడతారు. సీనియర్ సిటిజన్లతో పాటు సాధారణ ఖాతాదారులు సైతం వీటిలో పెట్టుబడి పెడతారు. అయితే ఎఫ్ డీలపై అందించే వడ్డీరేటును గమనించుకోవడం చాలా అవసరం. ఇటీవల రిజర్వ్ బ్యాంకు రెపోరేటును తగ్గించింది. దానికి అనుగుణంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు తమ రుణాలపై వడ్డీలను కుదించాయి. దానితో పాటు ఎఫ్ డీలపై వడ్డీరేట్లు కూడా తగ్గిపోయాయి. కానీ కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు (ఎఫ్‌ఎఫ్ బీ) మాత్రం ఏడాదికి 9 శాతం వరకూ వడ్డీరేటును అమలు చేస్తున్నాయి. వాటి వివరాలు, వడ్డీరేట్లను తెలుసుకుందాం. పేద, తక్కువ వర్గాల ప్రజలకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు అందించడం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు(ఎస్‌ఎఫ్ బీ) ప్రధాన కర్తవ్యం. అందుకోసం రిజర్వ్ బ్యాంకు వీటిని ఏర్పాటు చేసింది. చిన్న పరిశ్రమలు, చిన్న సన్నకారు రైతులు, చిన్న వ్యాపార యూనిట్లు, అసంఘటిత రంగంలో పనిచ్టేసే వారు వీటి ద్వారా సేవలు పొందుతారు. ఎస్‌ఎఫ్ బీలు కూడా ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తున్నాయి. ఏడాది కాలపరిమితికి ఎఫ్ డీలపై అత్యధిక వడ్డీరేటు అందిస్తున్నాయి. యూనిటీ స్మాల్ ఫైనాన్స్, నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులలో ఎఫ్ డీలపై అత్యధిక వడ్డీరేటు అమలవుతోంది. యూనిటీ బ్యాంకులో 1001 రోజులకు ఏడాదికి 9 శాతం వడ్డీరేటు ఉంది. మామూలుగా ఏడాదికి 7.85 శాతం అందజేస్తోంది. నార్త్ ఈస్ట్ బ్యాంకులో 18 నెలల ఒక్క రోజు నుంచి 36 నెలల కాలపరిమితికి 9 శాతం వడ్డీ లభిస్తుంది. ఏడాది స్థిర డిపాజిట్లపై 7 శాతం ఇస్తున్నారు. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల కాలపరిమితికి ఏడాది 8.6 శాతం, ఏడాదికి అయితే 8.25 శాతం వడ్డీ అందిస్తున్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 2 నుంచి 3 సంవత్సరాలు లేదా 1500 రోజుల డిపాజిట్లకు ఏడాదికి 8.5 శాతం వడ్డీ ఉంటుంది. ఇక ఏడాదికి 8 శాతం అమలు చేస్తున్నారు. ఈఎస్‌ఏఎఫ్ బ్యాంకులో 888 రోజులకు అత్యధికంగా 8.38 శాతం వడ్డీని అందిస్తారు. కానీ ఏడాదికి అయితే 6 శాతం ఉంటుంది.

## యుపిఐ చెల్లింపులపైనా ఫీజు..




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ), రూపే డెబిట్ కార్డుల ద్వారా నిర్వహించే లావాదేవీలపై మర్చెంట్ ఫీజులను తిరిగి వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించిన బ్యాంకింగ్ అసోసియేషన్ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలపైన ఎటువంటి అదనపు ఛార్జీలు లేవు. కాగా.. వార్షిక ఆదాయం రూ. 40 లక్షల కంటే ఎక్కువ ఉన్న వ్యాపారుల యుపిఐ చెల్లింపుల మీద మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్)ను మళ్ళీ తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు కేంద్రానికి పంపించారు. ఇది త్వరలోనే అమల్లోకి రానుందని రిపోర్టులు వస్తోన్నాయి. వీసా కార్డు, మాస్టర్ కార్డు వంటి డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల లావాదేవీలపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ చెల్లిస్తున్నారు. అదే తరహాలో యుపిఐ, డెబిట్ కార్డుల చెల్లింపుల పైనా కూడా చార్జీలు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే రూ.40 లక్షల కంటే తక్కువ ఆదాయం కలిగిన వ్యాపారులపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఫిన్‌టెక్ సంస్థల ప్రతినిధులు ఇటీవల ఆర్‌బిఐ గవర్నర్ సంజరు మల్హోత్రాతో భేటీలోనూ ఎండిఆర్ అమలు అంశాన్ని ప్రస్తావించారు.




## స్పేస్‌ఎక్స్‌తో ఎయిర్‌టెల్ ఒప్పందం

భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్‌నెట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు భారతీ ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో వినియోగదారులకు స్టార్‌లింక్ హైస్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు లభ్యం కానున్నాయని పేర్కొంది. కాగా.. స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేసన్ సేవలకు కేంద్రం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

అప్పుడే ఈ సేవలను భారత్‌లో ఇవ్వడానికి వీలుంటుందని తెలిపింది. భారత్‌లోని యూజర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పని చేయడం ఓ కీలకమైన మైలురాయని, తర్వాతి తరం శాటిలైట్ కనెక్టివిటీని యూజర్లకు అందించాలనే తమ నిబద్ధతకు నిదర్శనమని ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం అమల్లోకి వస్తే భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు లభించనుంది.

# జాతీయం – అంతర్జాతీయం



## అత్యంత కాలుష్య రాజధానిగా ఢిల్లీ టాప్ 20 నగరాల్లో 13 భారత్‌లోనే

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంగా వున్న టాప్ 20 నగరాల్లో 13 నగరాలు భారత్‌లోనే వున్నాయి. వీటిల్లో మేఘాలయలోని బైర్నిహాట్ నగరం ప్రపంచలోనే ప్రథమ స్థానంలో వుందని మంగళవారం ప్రచురితమైన కొత్త నివేదిక పేర్కొంది. కాలుష్య రాజధాని నగరాల్లో ఢిల్లీ తన మొదటి స్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచ నగరాల్లోని వాయు నాణ్యతపై స్విస్ ఎయిర్ టెక్నాలజీ కంపెనీ ఐక్యు ఎయిర్ 2024 సంవత్సరానికి వెలువరించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన దేశంగా భారత్ 2023లో మూడో స్థానంలో వుండగా, 2024లో ఐదవ స్థానంలోకి వచ్చింది.కొంత మెరుగుదల ఉన్నప్పటికీ ఇంకా చేయవలిసింది ఎంతో ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీని దాటి బైర్నిహాట్ మొదటి స్థానంలో చేరడానికి అక్కడ ఉన్న పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం ప్రధాన కారణం. ప్రపంచంలోని టాప్ 20నగరాల్లో పొరుగునున్న పాకిస్తాన్‌లో నాలుగు నగరాలుండగా, చైనాలో ఒకటి వుంది. క్యూబిక్ మీటర్‌కు 50.6 మైక్రోగ్రాములు చొప్పున గతేడాది భారత్‌లో పిఎం 2.5 కాన్‌సెంట్రేషన్‌ల్లో ఏడు శాతం క్షీణత నమోదైంది. 2023లో ఇది 54.4 మైక్రోగ్రామ్స్‌గా వుంది. గాలి నాణ్యత ఢిల్లీలో చాలా అధ్వాన్న స్థితికి చేరుకుంది. 2023లో క్యూబిక్ మీటర్ గాలిలో 102.4 మైక్రో గ్రాములుండగా, 2024కి వచ్చేసరికి అది 108.3కి చేరుకుంది. భారత్‌లోని అత్యంత కలుషితమైన నగరాల్లో బైర్నిహాట్, ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లాన్‌పూర్, ఫరిదీబాద్, లోని, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్‌నొయిడా, భివాండి, ముజఫర్‌నగర్, హనుమాన్‌ఘడ్, నొయిడాలు వున్నాయి. డబ్ల్యుహెచ్‌ఓ పరిమితి విధించిన కాలుష్యం కన్నా 10రెట్లు అధికంగా వున్న నగరాలు భారత్‌లో 35శాతం వున్నాయని నివేదిక పేర్కొంది.

## లోక్‌సభ ఎన్నికల వరకే ఇండియా బ్లాక్

కొల్లాం : గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటం జరపాలన్న ప్రత్యేక ప్రయోజనం కోసమే 26 బిజెపియేతర పార్టీలతో కలిసి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్, ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా) రూపొందిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పారు. 2024 తర్వాత అది ఎలా వుండాలనే అంశంపై ఎవరికీ ఎలాంటి ఆలోచనలు లేవని అన్నారు. కొల్లాంలో ఆదివారం కేరళ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని హిందూకు ప్రకాష్ కరత్ ఇంటర్వ్యూ ఇచ్చారు. 'మా పార్టీ సిపిఎం ఇటువంటి తరహాలో సంస్థాగత నిర్మాణాన్ని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే విభిన్నమైన విధానాలు, సిద్ధాంతాలు, వ్యక్తిత్వాలు కలిగిన 26 పార్టీలు కలిసి కేంద్ర స్థాయిలో అటువంటి ఏకీకరణ నిర్మాణాన్ని కలిగి వుండలేవు' అని కరత్ చెప్పారు. 'సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడానికి ఆ పార్టీలు ప్రయత్నించాయి. కానీ అది సరిగా పనిచేయదని మేం చెప్పాం. కేవలం నేతలందరూ సమావేశమవుతున్నారు అంతే. కొన్ని కమిటీలను ఏర్పాటు చేశాం. కానీ వాటిల్లో ఏదీ పనిచేయడం లేదు. అఖిల భారత స్థాయిలో చర్చలు జరపడం సాధ్యం కాదు కాబట్టే ఎన్నికల అవగాహన లేదా సీట్ల సర్దుబాటు అనేది రాష్ట్రాలవారీగా వుండాలని మేం చెప్పాం. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, సిపిఎం కలిసి పనిచేయలేవు. అలాగే కేరళలో సిపిఎం, కాంగ్రెస్‌లు కలిసి పనిచేయలేవు. కాబట్టి, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే రాష్ట్రాల స్థాయిలో ఎన్నికల అవగాహన వుండాలని భావించాం. దానివల్ల మంచి ఫలితాలే వచ్చాయి. బిజెపి మెజారిటీని కోల్పోయింది. 240 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందువల్ల ఇండియా బ్లాక్ దార్శనికత లేదా దృక్పథం అనేది కేవలం లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే' అని కరత్ విశ్లేషించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళం తప్పనిసరి:



తమిళనాడు: కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా సూత్రం అమలును రాష్ట్రంలోని రాజకీయ, సినీ ప్రముఖులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో తమిళ భాషలో నిర్వహించిన పరీక్షలో విఫలమైనందుకు తనను తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగం నుంచి తొలగించిందని ఆరోపిస్తూ ఎం.జయకుమార్ అనే వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. తన తండ్రి నావికాదళంలో పని చేస్తుండడం వల్ల తాను సీబీఎస్‌ఈ పాఠశాలల్లో చదివానని అన్నారు. అందుకే తనకు తమిళం నేర్చుకోవడానికి వీలుపడలేదని తెలిపాడు. కాగా న్యాయస్థానం అతడి పిటిషన్‌ను తోసిపుచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే అభ్యర్థులు తప్పనిసరిగా తమిళం రాయడం, చదవడం నేర్చుకోవాలని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళం తప్పనిసరి అని న్యాయస్థానం వెల్లడించింది. ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి పని చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు మాతృభాషైన తమిళం తెలియకపోతే రోజూవారీ పనులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర భాష వచ్చి ఉండాలని లేకపోతే వారు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించలేరని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.

## ఉన్నతాధికారులకు అలాంటి అవకాశం ఇవ్వలేం



న్యూఢిల్లీ : గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నతాధికారులకు ఇవ్వలేమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా మహారాష్ట్రలో ఒక మహిళను గ్రామ సర్పంచిగా తిరిగి నియమిస్తూ గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. పంచాయతీ ప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన అనేక ఘటనలు ఇటీవల తమ దృష్టికి వచ్చాయని పేర్కొంది. "ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన రెండు, మూడు కేసుల్లో మేం తీర్పులు ఇచ్చాం. మహారాష్ట్రలో ఇలా తరచూ జరుగుతోంది. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులు ఉండాలి. గ్రామీణ స్థాయి ప్రజాస్వామ్యాన్ని నిరాశపరిచే అవకాశం బ్యూరోక్రాట్లకు ఇవ్వకూడదు" అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కొన్ని సందర్భాల్లో ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసేందుకు పాత కేసులను బయటకు తీసేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించామని తెలిపింది. మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లా రోహా తాలుకాలోని ఐంఘఢ్ గ్రామ సర్పంచి కళావతి రాజేంద్ర కోకలేపై అనర్హత వేటు వేస్తున్నట్లు స్థానిక కలెక్టర్ గతేడాది ప్రకటించారు. అక్కడ కొత్తగా ఎన్నిక నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి నియమించారు. ఈ కేసుపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు కలెక్టర్ ఆదేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ జులై 7, 2024న తీర్పు వెలువరించింది. తాజాగా దీనిని సుప్రీం కూడా సమర్థించింది.

## 80మంది బందీలను విడిపించిన పాకిస్తాన్ సైన్యం

ఇస్లామాబాద్: ఉగ్రవాద సంస్థ బందీలుగా ఉంచిన 80 మంది రైలు ప్రయాణికులను పాకిస్తాన్ సైన్యం విడిపించింది. 43 మంది పురుషులు, 26 మంది మహిళలు, 11 మంది పిల్లలు సహా 80 మంది బందీలను ఉగ్రవాదుల నుండి భద్రతా దళాలు విజయవంతంగా విడిపించాయని భద్రతా వర్గాలు తెలిపాయి. మిగిలిన ప్రయాణీకులను సురక్షితంగా విడుదల చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కూడా వారు తెలిపారు. పాకిస్తాన్‌లోని వాయవ్య బెలూచిస్తాన్‌లో ప్రయాణికుల రైలును సాయుధ తీవ్రవాదులు మంగళవారం హైజాక్ చేశారు. 182మందికి పైగా ప్రయాణికులన బందీలుగా తీసుకున్నారు. రైలు డ్రైవర్‌ను గాయపరిచారని అధికారులు తెలిపారు. క్వెట్టా నుంచి పెషావర్‌కు రైలు ప్రయాణిస్తుండగా, బోలన్ జిల్లాలో ఈ దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపారు. భద్రతా దళాలు,

ఉగ్రవాదుల మధ్య భారీ కాల్పులు కొనసాగుతున్నాయని భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ దాడిలో రైలు డ్రైవర్, ఒక పోలీసు అధికారి, ఒక సైనికుడు మరణించారని పారామెడిక్ నజీమ్ ఫరూక్, రైల్వే అధికారి ముహమ్మద్ అస్లాంలు మాక్ రైల్వే స్టేషన్‌లో తెలిపారు. 9 బోగీలు వున్నా రైల్లో దాదాపు 500 మంది ప్రయాణికులు వుంటారని రైల్వే కంట్రోలర్ తెలిపారు. సొరంగం నెంబరు 8లో రైలును సాయుధులు ఆపేశారు. ట్రాక్‌ను పేల్చేసి..ఉగ్రవాదులు ట్రైన్‌ను హైజాక్ చేశారు.

## పాకిస్తాన్ రైలు హైజాక్ ఘటనలో 16 మంది ఉగ్రవాదులు మృతి

పాకిస్తాన్ : మంగళవారం ఉదయం క్వెట్టా నుంచి పెషావర్‌కు ప్రయాణిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును బెలూచిస్తాన్ బోలన్ జిల్లాలో ఉగ్రవాదులు హైజాక్ చేశారు. సమాచారమందిన వెంటనే పాకిస్తాన్ సైనిక బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రవాదులతో కాల్పులు జరిపారు. వరుసగా రెండో రోజు బుధవారం కూడా పాకిస్తాన్ భద్రతా దళాలు ఉగ్రవాదులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 16 మంది ఉగ్రవాదులు మృతి చెందారు. అలాగే 104 మంది ప్రయాణీకులను భద్రతా దళాలు రక్షించాయి. ఇంకా డజన్ల కొద్దీ ప్రయాణీకులు ఉగ్రవాదుల చేతుల్లో బందీలుగా ఉన్నారని పాకిస్తాన్ ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం సైనిక బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కాగా, రైలు హైజాక్ ఘటనపై ఐక్యరాజ్యసమితి స్పందించింది. ఉగ్రవాదుల చర్యను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియా తీవ్రంగా ఖండించారు. బందీలను తక్షణమే విడుదల చేయాలని ఓ ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు.



## బెదిరింపులకు బెదరం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

ఇరాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు లేదా బెదిరింపులతో చర్చలు జరిగితే వాటిని తిరస్కరిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ మంగళవారం తెలిపారు. ఇలా చేయవద్దు, అలా చేయవద్దు ఆదేశించి మాట వినకపోతే ఇలా చేస్తామని ట్రంప్ బెదిరింపులు చేయడం ఆమోదయోగ్యం కాదని ఇరాన్ ఉత్పత్తిదారులు, వ్యవస్థాపకులతో జరిగిన సమావేశంలో పెజెష్కియాన్ అన్నారు. ఇటీవల ట్రంప్ ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీకి లేఖ రాస్తూ.. టెహ్రాన్ తన అణు కార్యక్రమంపై కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని లేదా సైనిక చర్యను ఎదుర్కోవాలని బెదిరింపులకు దిగారు. ఇరాన్‌లో అంతిమ అధికారం కలిగి ఖమేనీ ఫిబ్రవరిలో ఇరాన్ అమెరికాతో చర్చలు జరపకూడదని అన్నారు. వాషింగ్టన్ అసలు ఒప్పందం నుండి వైదొలగడాన్ని ఉటంకిస్తూ దానిని "తెలివి తక్కువ పని" అని అన్నారు. ఇరాన్ ప్రపంచ దేశాల ఒప్పందాన్ని కోరుతుంది కానీ అవమానాన్ని అంగీకరించదని పెజెష్కియాన్ మంగళవారం పునరుద్ఘాటించారు.

## పిఎం శ్రీ పథకంతో త్రిభాషా విధానాన్ని ఆమోదించలేదు



చెన్నై : గత కొన్నిరోజులుగా త్రిభాషా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ డిఎంకె ఎంపీలు అనాగరికులు, అప్రజాస్వామికుల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే పిఎం శ్రీ పథకం విషయంలో తమిళనాడు అంగీకరించి ఆపై వెనక్కి తగ్గిందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించి తమిళనాడు సమ్మతించినట్లు గతేడాది మార్చి 15వ తేదీన లేఖను ధర్మేంద్ర విడుదల చేశారు. ధర్మేంద్ర లేఖపై బుధవారం డిఎంకె ఎంపి కనిమొళి స్పందించారు. పిఎం శ్రీ పథకానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వం లేఖను ఆమె ఎక్స్ పోస్టులో షేర్ చేశారు. ఈ లేఖలో జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)లో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పిఎం శ్రీ పథకం అమలుకు సంబంధించి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ నేతృత్వంలోని కమిటీ సిఫార్సుల ఆధారంగా మాత్రమే అంగీకరిస్తుందని, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుల ఆధారంగా కాదని ఈ లేఖ స్పష్టంగా పేర్కొందని కనిమొళి తెలిపారు. త్రిభాషా విధానం, ఎన్ఇపిని పూర్తిగా అంగీకరించినట్లు మేము ఎక్కడా ఈ లేఖలో ప్రస్తావించలేదు. తమిళనాడుకి ఏది ఆమోదయోగ్యమో మేము దాన్నే అంగీకరిస్తాం.. ఈ విషయంలో ఎక్కువ కాదు.. తక్కువ కాదు. ధర్మేంద్ర ప్రధాన్ వాస్తవాలను వక్రీకరించడం ఆపండి అని ఆమె ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.



## షేక్ హసీనా ఆస్తులు సీజ్

బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్‌లో ఆమెకున్న ఆస్తులతో పాటు, కుటుంబ సభ్యుల ఆస్తులను సీజ్ చేయాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా ముదిరిన నిరసనల కారణంగా.. గతేడాది ఆగస్టు 5 న షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసిన సంగతి విదితమే. రాజీనామా అనంతరం, ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక సంఘం డిప్యూటీ డైరెక్టర్ మోనిరుల్ ఇస్లాం, హసీనా ఆస్తులను సీజ్ చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసుపై మంగళవారం మెట్రోపాలిటన్ సీనియర్ ప్రత్యేక న్యాయమూర్తి జాకీర్ హుస్సేన్ విచారణ నిర్వహించి, హసీనా ఆస్తులను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం.. హసీనా కుటుంబానికి చెందిన 'సుధాసదన్' భవనం సహా ఇతర ఆస్తులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. హసీనా భర్త, అణు శాస్త్రవేత్త ఎం.ఏ. వాజెద్ మియాకు 'సుధా మియా' అనే మరో పేరు ఉంది. అందుకే, ఆయన నివాసానికి 'సుధాసదన్' అనే పేరు పెట్టారు.

## మీ కార్లు , కలప, ఇంధనం ఏమీ మాకొద్దు



వాషింగ్టన్ : అమెరికా, కెనడా పరస్పరం 25 శాతం వరకు ప్రతీకార సుంకాలను విధించుకుంటున్నట్టు ప్రకటించుకుంటున్న సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకాల విషయంలో కెనడా వైఖరిని తప్పుపడుతూ సుంకాల దుర్వినియోగదారుగా విమర్శించారు. " ఒంటారియో ప్రీమియర్ మా రాష్ట్రాలకు విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25 శాతం పెంచుతున్నట్టు ప్రకటించారు. విద్యుత్‌పై టారిఫ్‌లను ప్రకటించే అవకాశం కూడా ఆ దేశానికి లేదు. ఇకపై ఆ కెనడాకు అమెరికా సబ్సిడీ ఇవ్వబోదు. మాకు మీ కార్లు, కలప, శక్తి, విద్యుత్, ఇంధనం ఏవీ అవసరం లేదు. ఈ విషయాన్ని మీరు త్వరలోనే తెలుసుకుంటారు " అని ట్రంప్ కెనడాను హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళ్తున్నాయి. కెనడాకు చెందిన ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రో పవర్, సహజవాయువు, ఎలక్ట్రిసిటీ పై అమెరికా ఆధారపడి ఉంది. కెనడా లోని ఒంటారియో ప్రీమియర్ డగ్‌ఫోర్డ్ ఇటీవల అమెరికాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. అమెరికా తమపై సుంకాల విధింపును అమలు చేస్తున్న నేపథ్యంలో తాము కూడా ప్రతీకార సుంకాలు విధిస్తామని చెప్పారు. తమ దేశం ఆర్థికంగా దెబ్బతింటుంటే చూస్తూ కూర్చోబోమని తేల్చి చెప్పారు. " కరెంట్ కోతలు విధిస్తాం. ఒంటారియోతో మస్క్ నేతృత్వం లోని స్టార్‌లింక్‌కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాం. వారు మా ఇంధనంపై ఆధారపడ్డారు. కాబట్టి వాళు కూడా నొప్పి భరించాలి. ట్రంప్ కెనడా ప్రజలను తక్కువ అంచనా వేస్తున్నారు. మా స్టోర్ల నుంచి ఆల్కహాలును తొలగించాలని యోచిస్తున్నాం " అని పేర్కొన్నారు.

## మాస్కోపై ఉక్రెయిన్ ప్రతీకార దాడి



మాస్కో : ఉక్రెయిన్‌యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నాల్లో భాగంగా సౌదీ అరేబియాలో చర్చలు జరుగుతున్న సమయంలో ఆ రెండు దేశాల మధ్య దాడులు ఆగడం లేదు. దాదాపు 10 రష్యా రీజియన్లలో 337 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్టు రష్యా మిలిటరీ మంగళవారం వెల్లడించింది. ఉక్రెయిన్ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారని పేర్కొంది. ఉక్రెయిన్ డ్రోన్లలో 126ని సరిహద్దు లోని కుర్స్ రీజియన్‌లో కూల్చివేశారు. ఈ ప్రాంతాలు కొన్ని కీవ్ బలగాల నియంత్రణలో ఉన్నాయి. మరో 91 డ్రోన్లు మాస్కో రీజియన్‌లో కూల్చివేసినట్టు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉక్రెయిన్ సరిహద్దు లోని బెల్గొరోడ్, బ్రైయాన్స్ , వొరొనెజ్ రీజియన్లలో, రష్యాలో ఉన్న కలుగా, లిపెట్స్కి, నిఝ్ని నొవొగొరాడ్, ఒరిల్, ర్యాజన్ తదితర జోన్లలో డ్రోన్లను కూల్చివేసినట్టు పేర్కొంది. రష్యా రాజధానిగా టార్గెట్ చేసుకున 70 డ్రోన్లు దాడి చేయగా, వాటిని కూల్చివేసినట్టు మాస్కో మేయర్ సెర్గే సొబ్యానిన్ వెల్లడించారు. మాస్కో రీజియన్ గవర్నర్ అంద్రే వొరొబియోవ్ ఉక్రెయిన్ దాడుల్లో ఒకరు చనిపోయారని, తొమ్మిది మంది గాయపడ్డారని తెలియజేశారు. ఈ రీజియన్‌లో ఏడు అపార్టుమెంట్లు దెబ్బతిన్నాయన్నారు. వేరే ప్రాంతంలో పార్కింగ్ చేసి ఉన్న అనేక కార్లు మంటలకు దగ్ధమయ్యాయని, ఆ రీజియన్‌లో మరో రెండు అపార్టుమెంట్‌లు దెబ్బతిన్నాయని చెప్పారు. లిపెట్స్క్ లోని జాతీయ రహదారిపై ఒకరు గాయపడ్డారని తెలిపారు. మాస్కో అవతల, డొమొడిడోవో, వ్నుకోవో, షెరెమెట్యేవో, జుకోవ్‌స్కీ, లోను, యారోస్లావి, నిఝనీనొవొగొరోడ్ రీజియన్ల లోను మొత్తం ఆరు విమానాశ్రయాలలో విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేశారు. మాస్కో రీజియన్ లోని డొమొడిడోవో స్టేషన్‌లో రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా కొంతసేపు రద్దు చేశారు.

## డీలిమిటేషన్ వ్యతిరేక సదస్సుకు బిజెడి

భువనేశ్వర్ : లోక్‌సభ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్)ను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో చెన్నరులో ఈ నెల 22న డిఎంకె నిర్వహించనున్న సదస్సుకు ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతా దళ్ (బిజెడి) హాజరు కానుంది. ఈ మేరకు డిఎంకె నాయకులు దయానిధి మారన్, తమిళనాడు ఐటిశాఖ మంత్రి టిఆర్‌బి రాజాజా భువనేశ్వర్ వెళ్లి నవీన్ పట్నాయక్‌ను ఆహ్వానించగా అందుకు ఆయన సమ్మతించారు. ఈ విషయాన్ని బిజెడి ఉపాధ్యక్షులు దేబీ ప్రసాద్ మిశ్రా తెలిపారు. డీలిమిటేషన్ సమస్య పట్ల తమ పార్టీ కూడా ఆందోళన వ్యక్తం చేస్తోందని, 22న జరిగే సమావేశానికి నవీన్ పట్నాయక్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దయానిధి మారన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్ష ధోరణితో చేస్తున్న డీలిమిటేషన్ కసరత్తుకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఇప్పటికే తమ అధినేత స్టాలిన్ నొక్కి చెప్పారని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, పంజాబ్‌కు ఎక్కవ ఎంపీ స్థానాలను కోలోనష్టపోతాయని మారన్ చెప్పారు. ఇప్పటికే నిధుల్లో కేంద్రం కోత విధిస్తోందని, ఇక ఎంపీ స్థానాలు తగ్గిపోతే అస్సలు పట్టించుకోబోదని ఆందోళన వ్యక్తం చేశారు.

# చక్కని ఆరోగ్యం

## ఇదేం చేస్తుందిలే అనుకునేరు..



లవంగాలను శతాబ్దాలుగా భారతీయ, ఆసియా వంటకాల్లో ఉపయోగిస్తున్నారు.. వాటి రుచి, వాసన, ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందాయి. అయితే.. లవంగాలు శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి.. అనేక రకాల శరీర సమస్యలను నయం చేయడానికి ఆయుర్వేదంలో లవంగాల ప్రస్తావన ఉంది.. దీనిని శక్తివంతమైన ఔషధంగా పేర్కొంటారు. మన వంటగదిలో సాధారణంగా ఉపయోగించే మసాలా దినుసుల్లో లవంగం ఒకటి.. లవంగాలు మంచి సువాసనతోపాటు ఘాటుగా ఉంటాయి.. ఇవి ఆహార రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.. లవంగాలను శతాబ్దాలుగా భారతీయ, ఆసియా వంటకాల్లో ఉపయోగిస్తున్నారు.. వాటి రుచి, వాసన, ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందాయి. అయితే.. లవంగాలు శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి.. అనేక రకాల శరీర సమస్యలను నయం చేయడానికి ఆయుర్వేదంలో లవంగాల ప్రస్తావన ఉంది.. దీనిని శక్తివంతమైన ఔషధంగా పేర్కొంటారు ఆయుర్వేద నిపుణులు.. లవంగాల చిన్న మొగ్గలను సుగంధ ద్రవ్యంగా మాత్రమే కాకుండా ఆయుర్వేద వైద్యంలో కూడా ఉపయోగిస్తారు. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. లవంగాలు వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి.. ముఖ్యంగా శీతాకాలంలో దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. లవంగాలలో విటమిన్ కె, ఫోలేట్, మాంగనీస్, పొటాషియం, బీటా కెరోటిన్ వంటి ఇతర ముఖ్యమైన ఖనిజాలు వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ మూలకాల కలయిక వివిధ శరీర భాగాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది.. ఇంకా అనేక వ్యాధులను నివారించేందుకు ఉపయోగపడుతుంది. జీవక్రియ: లవంగాలు తినడం వల్ల శరీరంలో జీవక్రియ పెరుగుతుంది. లవంగాలలో లభించే యూజినాల్ వంటి అంశాలు శరీర కొవ్వును కాల్చడంలో సహాయపడతాయి.. ఇది బరువు తగ్గడానికి సహజ నివారణగా పనిచేస్తుంది. లవంగాలలో లభించే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంతేకాకుండా, లవంగాల వినియోగం శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది మరియు గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. లవంగం నూనె: వైద్యశాస్త్రంలో కూడా లవంగం నూనెకు ముఖ్యమైన స్థానం ఉంది. ఆయుర్వేదంలో, లవంగం నూనెను అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. దీని యాంటీ బాక్టీరియల్ – యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా, దీనిని పంటి నొప్పి, చిగుళ్ల వాపు, ఇన్ఫెక్షన్ల చికిత్సలో ఉపయోగిస్తారు. లవంగం నూనె ఒక సహజ మత్తుమందు (తిమ్మిరి కలిగించే ఏజెంట్) లాంటిది.. ఇది పంటి నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది కడుపు పూతలను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది. లవంగం నూనె తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.. కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.



## కరివేపాకుని ఇలా తింటే కలిగే బెనిఫిట్స్...

ఆహార రుచిని పెంచడానికి అనేక పదార్థాలను ఉపయోగిస్తారు. భారతీయ వంటగదిలో ఉపయోగించే సుగంధ ద్రవ్యాలు ఆహార రుచిని పెంచడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. సాధారణంగా దాదాపు అందరూ ఉపయోగించే పదార్థాలలో కరివేపాకు ఒకటి. ఇది ఆహార రుచిని పెంచడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యం, అందానికి కలిగే ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి. కరివేపాకు తినడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి ఐరన్ లోపం తగ్గుతుంది. ఇందులో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని ఆహారంలో తీసుకుంటే చాలా లాభాలున్నాయి. బరువు తగ్గడానికి, జీర్ణక్రియ బాగా ఉండటం చాలా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో, కరివేపాకు మీ జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె సంబంధ సమస్యలు తగ్గి హార్ట్ హెల్త్ బాగుంటుంది. కరివేపాకు నమలడం వల్ల ఇది ఆమ్లతను తగ్గించడం, జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం చికిత్సకు కూడా సహాయపడుతుంది. అంతేకాదు.. కరివేపాకులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది దంతాలు, ఎముకల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. కరివేపాకు తినడం వల్ల కీళ్ళనొప్పులు, షుగర్ ఉన్నవారిలో ఎముకలని నొప్పిని తగ్గించి ఎముకల్ని బలంగా మారుస్తుంది. కరివేపాకులో ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, దీనిని తీసుకోవడం వల్ల డీటాక్సీఫైయర్‌లా పనిచేస్తుంది. కరివేపాకులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య దూరమవుతుంది. జుట్టు రాలడానికి కారణం కుదుళ్ళు ఆరోగ్యంగా లేకపోవడమే.. ఇందుకు ప్రోటీన్ లోపం, ఐరన్ లోపం. ఈ రెండు లోపాల కారణంగా జుట్టు రాలుతుంది. అయితే, కరివేపాకు తింటే ఈ సమస్యలు దూరమవుతాయి. కరివేపాకులో విటమిన్ బి12, విటమిన్ ఇ జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

## నానబెట్టి రాత్రి పడుకునే ముందు తినండి..!

### ఒంట్లో కొవ్వు కరిగిపోవాల్సిందే..



పండ్లు, కూరగాయలే కాకుండా, కొన్ని ప్రత్యేక రకాల గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఒకటి సబ్జా విత్తనాలు. ఈ విత్తనాలు బరువు తగ్గడం నుండి రక్తంలో చక్కెర నియంత్రణ వరకు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అందుకే సబ్జా గింజలు పోషక శక్తి కేంద్రాలుగా ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం మీరు వయసు పెరిగే కొద్దీ అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది. పండ్లు, కూరగాయలే కాకుండా, కొన్ని ప్రత్యేక రకాల గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఒకటి సబ్జా విత్తనాలు. ఈ విత్తనాలు బరువు తగ్గడం నుండి రక్తంలో చక్కెర నియంత్రణ వరకు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అందుకే సబ్జా గింజలు పోషక శక్తి కేంద్రాలుగా ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సబ్జా గింజలను తుక్మారియా లేదా తులసి గింజలు అని కూడా పిలుస్తారు. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. శరీరం బరువు తగ్గడానికి సహాయపడతాయి. వీటిని ప్రతిరోజూ తక్కువ పరిమాణంలో తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఈ విత్తనాలు కొంచెం గట్టిగా ఉంటాయి, కాబట్టి వాటిని అలాగే తినలేము. వాటిని తినడానికి ముందు, వాటిని నీటిలో కాసేపు నానబెట్టాలి. మీరు జ్యూస్‌లు, స్మూతీలు, షేక్‌లకు సబ్జా విత్తనాలను యాడ్ చేసుకోవచ్చు. సబ్జా గింజల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు ఎ, కె, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, కార్బోహైడ్రేట్లు, వివిధ ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. దాదాపు కేలరీలు ఉండవు. వేసవిలో దీని వినియోగం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.. ఎందుకంటే ఇది శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. సబ్జా గింజల్లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దీన్ని తినడం వల్ల కడుపు నిండిపోతుంది. మీకు తరచుగా ఆకలిగా అనిపించదు. ఇది బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుంది. ఈ విత్తనాలలో ఆల్ఫా లినోలెనిక్ ఆమ్లం కూడా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. సబ్జా గింజలు జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతాయి. మలబద్ధకంతోపాటు కడుపు ఉబ్బరం సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అసిడిటీ, ఛాతిలో మంటను తగ్గిస్తుంది. సబ్జా గింజలు వాటిలో ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గించడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. దీన్ని తినడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. సహజంగా చల్లదనాన్నిచ్చే సబ్జా గింజలు వేసవిలో కడుపుని చల్లగా ఉంచుతాయి.

సబ్జా గింజలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతాయి టైప్-2 డయాబెటిస్ రోగులకు సబ్జా విత్తనాలు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు.

## తాజా పండ్లు.. పండ్ల జ్యూస్..

### బరువు తగ్గేందుకు ఏది మంచిది?




వేసవిలో ఉపశమనం పొందడానికి చాలా మంది పండ్ల రసాలు, శీతల పానియాలు తాగుతూ సేద తీరుతుంటారు. ముఖ్యంగా కొంతమంది జ్యూసీ పండ్లు తింటారు. మరికొందరు ఇంట్లోనే జ్యూస్ తయారు చేసుకుని తాగుతుంటారు. ఆరోగ్యానికి పండ్లు చాలా మేలు చేస్తాయి. అంతే కాకుండా పండ్ల రసం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా బోలెడు ఉన్నాయి. వేసవి దాదాపు మొదలైనట్లే. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది పండ్ల రసాలు, శీతల పానియాలు తాగుతూ సేద తీరుతుంటారు. కొంతమంది జ్యూసీ పండ్లు తింటారు. మరికొందరు ఇంట్లోనే జ్యూస్ తయారు చేసుకుని తాగుతుంటారు. ముఖ్యంగా ఆరోగ్యానికి పండ్లు చాలా మేలు చేస్తాయి. అంతే కాకుండా పండ్ల రసం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే బరువు తగ్గాలని భావించే వారికి పండ్లు లేదా పండ్ల రసం ఏది మంచిది? ఈ రెండింటిలో ఏది సులభంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది? అనే సందేహం ఉంటుంది. పండ్లను తినడం వల్ల శరీరానికి పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణక్రియ, బరువు నిర్వహణ, రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా తాజా పండ్లను తీసుకోవడం వల్ల శరీరానికి విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఆహారంలో క్రమం తప్పకుండా పండ్లను చేర్చుకోవడం వల్ల ఊబకాయం, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అయితే పండ్లు తినడం వల్ల బరువు సులువుగా తగ్గవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల, ఈ పండ్లను ఎక్కువగా తినడం ద్వారా బరువు తగ్గవచ్చు. బరువు తగ్గానికి సహాయపడే పండ్లలో ఆపిల్, బేరి, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం మంచిది. సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పండ్లతో పండ్ల జ్యూస్ తయారు చేస్తుంటాం. పండ్లను నేరుగా తినడానికి ప్రత్యామ్నాయంగా జ్యూస్ తాగుతుంటాం. అయితే పండ్లలో ఉన్నంత ఫైబర్ పండ్ల రసంలో ఉండదు. అంతేకాకుండా పండ్లలో కనిపించే అన్ని పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు జ్యూస్‌లో కనిపించవు. అందుకే బయట కొనే ప్యాక్ చేసిన జ్యూస్‌లను కొని తాగడం మంచిది కాదు. ఎందుకంటే వాటిలో చక్కెర, కేలరీలు ఎక్కువగా ఉంటాయి.

## నైట్ షిఫ్ట్ వర్క్ చేసే వారికి

### వెన్నులో వణుకుపుట్టించే న్యూస్..!




రాత్రి షిఫ్ట్ పనులు చేసే వారి ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయి. ముఖ్యంగా నిద్ర లోపం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇది జలుబు, బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. తాజా పరిశోధనల ప్రకారం రాత్రి షిఫ్ట్ పనులు నిద్ర లోపాన్ని పెంచి శరీర పనితీరును దుష్ప్రభావితం చేస్తాయి. రాత్రి పూట పని చేయడం అనేది అనేక రంగాల్లో అవసరమైందే అయినా.. ఇది ఆరోగ్య సమస్యలతో సంబంధం కలిగి ఉంది. రాత్రి పూట పని చేయడం శరీరంలో రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుందని, వ్యక్తులు తరచుగా శీతల జలుబు, నిమోనియా వంటి ఇన్ఫెక్షన్లకు గురవుతున్నారని కొన్ని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. రాత్రి షిఫ్ట్ పని చేయడం వల్ల రోగనిరోధక శక్తిపై పడే ప్రభావం గురించి వివరంగా తెలుసుకుందాం. రాత్రి పూట పని చేయడం శరీరంలోని సహజ సర్కేడియన్ రిథమ్ (సమయజ్ఞానం) ను భంగం చేయడం వల్ల సరైన నిద్ర లేకపోవడం లేదా నాణ్యమైన నిద్ర లేకపోవడం జరుగుతుంది. నిద్ర అనేది రోగనిరోధక శక్తిని కాపాడుకోవడానికి చాలా ముఖ్యమైనది. అది సరిగా లేకపోతే శరీరం సాధారణ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడానికి కష్టపడుతుంది. ఇటీవల జరిగిన అధ్యయనాల ప్రకారం రాత్రి పూట పని చేసే వారు తరచుగా రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వల్ల ఇన్ఫెక్షన్లకు గురవుతున్నారు. నార్వేలో శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో రాత్రి పూట పని చేయడం వల్ల వచ్చే నిద్ర లోటు (స్లీప్ డెబ్ట్) వల్ల ఇన్ఫెక్షన్ల ముప్పు బాగా పెరుగుతుందని నిరూపించారు. రాత్రి షిఫ్ట్‌ల వల్ల నిద్ర పోయే సమయం తగ్గిపోవడం శరీరాన్ని సైనసిటిస్, బ్రోన్కైటిస్ వంటి శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లకు బలహీనంగా మారుస్తుంది. క్రోనోబయాలజీ ఇంటర్నేషనల్ లో ప్రచురించిన అధ్యయనంలో 1,335 మంది ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలపై పరిశోధన జరిగింది. వీరిలో ఎక్కువ మంది మహిళలు. వీరి సగటు వయస్సు 41.9 సంవత్సరాలు. ఈ కార్యకర్తలు తాము ఎన్ని గంటలు నిద్రపోయారో, షిఫ్ట్ షెడ్యూల్లు, మూడు నెలల్లో పొందిన ఇన్ఫెక్షన్లను నమోదు చేశారు. ఈ పరిశోధనలో తగినంత నిద్ర లేకపోయిన వారు సాధారణ జలుబు వచ్చే అవకాశాలు 33 శాతం పెరిగినట్టు, తీవ్ర నిద్ర లోటు ఉన్నవారికి నిమోనియా వచ్చే అవకాశం 129 శాతం పెరిగిందని తేలింది. నిద్ర లోటు అనేది అవసరమైన నిద్రను కోల్పోవడం వల్ల కలిగే స్థితి. ఇది క్రమంగా చెడు ప్రభావాలను కలిగిస్తుంది. రాత్రి షిఫ్ట్‌ల వల్ల నిద్ర లోటు తీవ్రంగా ఉంటుంది. ఎందుకంటే అసమయజ్ఞానంలో పనిచేయడం వల్ల శరీరం అంతరాయమయ్యే నిద్ర పొందడానికి అవకాశాన్ని కోల్పోతుంది. శరీరం తన రోగనిరోధక శక్తిని నిద్రలోనే పునరుద్ధరిస్తుంది. అందువల్ల రాత్రి షిఫ్ట్‌లలో పనిచేసేవారికి శరీరం తిరిగి బలపడటానికి కష్టంగా ఉంటుంది. రాత్రి షిఫ్ట్‌లో పనిచేసేవారు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నిద్ర కోసం ప్రయత్నించాలి. శాస్త్రవేత్తలు సూచిస్తున్నట్లుగా షిఫ్ట్ ప్లానింగ్‌లో సరైన విరామాలు, సమయపాలనను అమలు చేయడం ద్వారా నిద్ర లోటును తగ్గించవచ్చు.

## సరిగ్గా నిద్రపోకపోతే మీ ఆరోగ్యం షెడ్డుకే.!

ఇది కొంచెం ఆలోచించాల్సిన అంశమే.. ఇండియాకు నిద్ర పట్టట్లేదు. దేశంలో కంటి నిండా నిద్రపోయిన వారు కరువు అయ్యారు. అవునండీ.! ఇది నిజమే.. రోజుకు 8 నుంచి 10 గంటలు నిద్ర పోవాలి. అయితే దేశంలో 2 శాతంమందికే కంటి నిండా నిద్ర పడుతోంది. ఇండియాకు నిద్ర పట్టట్లేదు. కంటి నిండా కునుకు లేదు. దేశం నిదరోవట్లేదు. దేశమంటే మనుషులే కదా! ఇప్పుడు దేశంలో చాలామంది నిద్ర లేమితో బాధ పడుతున్నారు. కంటి నిండా కునుకు తీసి ఎన్నాళ్లయిందో అంటూ బాధ పడుతున్నారు. దేశంలో స్లీప్ డిజార్డర్‌తో ఎంతమంది బాధ పడుతున్నారో చూద్దాం. ఇదేదో ఆషామాషీగా చెప్పింది కాదు. దేశంలోని 348 జిల్లాల్లో 43వేల మందితో సర్వే చేసి చెప్పారు నిపుణులు. అయితే ఏ కారణం వల్ల ఎక్కువగా స్లీప్ డిస్టర్బ్ అవుతుందో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. అదేపనిగా బాత్రూమ్‌కి వెళ్లడమే నిద్రకు పెద్ద డిస్ట్రబెన్స్‌గా 72 శాతం మంది చెబుతున్నారు. ఇక స్లీప్ షెడ్యూల్‌లో తేడా వల్ల నిద్రాభంగం అంటున్నారు 25 శాతంమంది. ఇక దోమలు, బయటి శబ్దాలు కారణం అని కొందరు, మెడికల్ కండిషన్స్ అని కొందరు చెబుతున్నారు. ఇంకొంతమంది పిల్లలు, ఇంట్లో సమస్యలు అని వాపోతున్నారు. మరికొందరు మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయి అర్ధరాత్రి, అపరాత్రి చాటింగులతో నిద్ర పోవడమే మానేశారు. సరైన నిద్రలేకపోవడంతో ఇండియాలో 47 శాతంమంది ఉద్యోగులు వారంలో ఒక్క రోజైనా లీవ్ పెడుతున్నారంటే, నిద్ర లేమి ఎంత పెద్ద సమస్యగా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఇక నైట్ షిఫ్ట్ కారణంగా 37 శాతం స్లీప్ డిసార్డర్‌తో బాధ పడుతున్నారు. కంటి నిండా కునుకు లేకపోవడంతో చాలామందికి గుండె జబ్బులు, ఊబకాయం, టైప్ -2 డయాబెటిస్ వంటి సమస్యలు వస్తున్నాయి.



# సినిమా





## విశ్వంభర అంత రిస్కు చేయగలదా

మెగాస్టార్ చిరంజీవి మెగా ఫాంటసీ మూవీ విశ్వంభర విడుదల చిరు పుట్టినరోజు ఆగస్ట్ 22కి ఉండొచ్చన్న వార్త మెల్లగా పాకుతోంది. యూనిట్ నుంచి ఎలాంటి అధికార ప్రకటన రానప్పటికీ వేసవిలో హరిహర వీరమల్లు ఉంది కాబట్టి మరో మెగా ప్యాన్ ఇండియా మూవీ ఎందుకనే ఉద్దేశంతో పాటు హీరో బర్త్ డే అయితే మంచి సందర్భం అవుతుందనే అభిప్రాయం కొందరు ఫ్యాన్స్ వ్యక్తం చేయడంతో దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకునే ఆలోచనలో యువి క్రియేషన్స్ ఉందని లేటెస్ట్ అప్డేట్. అయితే అంత రిస్క్ నిజంగా తీసుకుంటారా అంటే డౌటే. ఎందుకంటే దానికి పలు కారణాలున్నాయి. ఆగస్ట్ 14 జూనియర్ ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ వార్ 2 ఉంది. ఖచ్చితంగా డేట్ మిస్ చేయకూడదనే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ పక్కా ప్లానింగ్ తో ముందెకెళ్తోంది. హృతిక్ గాయం వల్ల బ్రేక్ పడినా సరే ఎలాంటి ఇబ్బంది లేదంటోంది. ఇంకోవైపు రజనీకాంత్ కూలికి కూడా అదే తేదీని చూస్తున్నారు.

ఒకవేళ వార్ 2 ఫిక్స్ అయితే వారం రెండు వారాలు ఆలస్యంగా అయినా కూలిని బరిలో దిగుతుందని చెన్నై వర్గాల కథనం. ఇది మాములు మల్టీస్టారర్ కాదు. రజనితో పాటు నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్రల కాంబో వినగానే హైప్ పెంచుతోంది. తెలుగు వెర్షన్ కే నలభై కోట్ల దాకా రేట్ పలుకుతోందని ఇండస్ట్రీ టాక్. వీటికి తోడు ఆగస్ట్ 15 ది ఢిల్లీ ఫైల్స్ ని తీసుకొస్తున్నారు. స్టార్ క్యాస్టింగ్ లేకపోయినా భారీ ఎత్తున రిలీజ్ ఉంటుంది. వీటి మధ్య విశ్వంభర రిస్క్ చేయడం కంటే సోలో డేట్ చూసుకోవడం బెటర్. ముందు నుంచి ప్రచారం జరుగుతున్నట్టు మే 9 బెస్ట్ అయ్యేది. గ్యాంగ్ లీడర్, జగదేకవీరుడు అతిలోకసుందరి సెంటిమెంట్ కూడా కలిసివచ్చేది.

## రాబిన్ హుడ్ మీద నమ్మకం వచ్చేసింది

గత డిసెంబర్లోనే రావాల్సిన రాబిన్ హుడ్ తిరిగి సంక్రాంతి అనుకుని పోటీ వల్ల మళ్ళీ వద్దనుకుని చివరాఖరికి మార్చి 28 విడుదలవుతున్న సంగతి తెలిసిందే. వరస ఫ్లాపుల తర్వాత ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టాల్సిన బాధ్యత మోస్తున్న నితిన్ కు ఈ సినిమా మీద భారీ ఆశలున్నాయి. అందులోనూ కెరీర్ పెద్ద హిట్ భీష్మ ఇచ్చిన వెంకీ కుడుముల దర్శకుడు కావడంతో ఆ నమ్మకం రెట్టింపయ్యింది. నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో హీరో, డైరెక్టర్ ఇద్దరి మాటల్లో అదే వ్యక్తమయ్యింది.

ఫైనల్ కాపీ చూశాక ఇద్దరు మాట్లాడుకుని, ప్రేమించుకుని, కామించబోతు ఆగిపోయామని నితిన్ చెప్పడం ఘొల్లున నవ్వించింది. అంతగా సినిమా నచ్చిందని చెప్పడం నితిన్ ఉద్దేశం. శ్రీలీల, వెంకీ కుడుముల, నిర్మాత రవిశంకర్ తదితరులు మాటల్లోనూ ఇదే స్పష్టమయ్యింది. నాటకిరీటీ రాజేంద్ర ప్రసాద్ కొన్నేళ్ల పాటు తనను గుర్తు పెట్టుకుంటారని, పోస్టర్లలో తాను కనిపించకపోయినా గొప్ప పాత్ర ఇచ్చారంటూ తనదైన శైలిలో నవ్వులు పూయిస్తూ చెప్పారు. వెంకీ కుడుములకు ఈ సక్సెస్ చాలా కీలకం. ఛలో తర్వాత భీష్మ సూపర్ హిట్ అయ్యింది. చిరంజీవి ప్రాజెక్టు అనౌన్స్ మెంట్ దాకా వచ్చి ఆగిపోయింది. తర్వాత కొంత గ్యాప్ తీసుకుని రాబిన్ హుడ్ సిద్ధం చేసుకున్నాడు. ఇది బ్లాక్ బస్టర్ అయితే టాప్ లీగ్ లోకి వచ్చేయొచ్చు. నితిన్ విషయానికి వస్తే తక్కువ నిడివిలో బ్యాక్ టు బ్యాక్ పలకరించబోతున్నాడు. ఇప్పుడు రాబిన్ హుడ్ కనక వర్కౌట్ అయితే ఆపై మే లేదా జూన్ లో రిలీజయ్యే వేణు శ్రీరామ్ తమ్ముడు బిజినెస్ కి హైప్ వస్తుంది. రాబిన్ హుడ్ లో లక్కీ గర్ల్ శ్రీలీల ఎలాగూ ఉంది కాబట్టి ఫ్యాన్స్ నిశ్చింతగా ఉన్నారు. అలాని పోటీ లేదని కాదు. మ్యాడ్ స్క్వేర్ కి యూత్ లో మంచి క్రేజ్ ఉంది.





## సాయికుమార్‌కి

### కొమురం భీమ్ జాతీయ పురస్కారం

నటుడు సాయి కుమార్‌కి అరుదైన గౌరవం లభించింది. 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికి సాయికుమార్‌ని ఎంపిక చేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్థ సారథి, కో–చైర్మన్ నాగబాల డి.సురేష్ కుమార్, కన్వీనర్ కొమురం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు ఓ అధికారిక ప్రకటనలో తెలిపారు. గత 12 సంవత్సరాలుగా 'భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్' సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్‌ను అందిస్తున్నారు. గతంలో ఈ కొమురం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారంతో సన్మానించారు. ఈ అవార్డుతో పాటు జ్ఞాపికను, యాభై ఒక వెయ్యి రూపాయల నగదు అందిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈనెల 23వ తేదీ ఈ పురస్కరోత్సవం కొమురం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రంలోని ప్రమీల గార్డెన్స్‌లో జరుగనుంది. శాసనసభ్యులు కోవా లక్ష్మి, బిజెపి నాయకులు అరిగెల నాగేశ్వర రావు పర్యవేక్షణలో ఈ వేడుక జరుగనుందని నిర్వాహకులు తెలిపారు.

## డాక్టర్ శ్రీలీల..

### బాలీవుడ్ వర్గాల్లో చర్చ



ఇంత సన్నని దారం దొరికితే చాలు పెద్ద వస్త్రం కుట్టేయడం బాలీవుడ్ వర్గాల్లో సర్వ సాధారణం. కాకపోతే ఈసారి టాపిక్ తెలుగు హీరోయిన్ ముడిపడి ఉంది కాబట్టి దీని ప్రస్తావన తీసుకురావాల్సి వచ్చింది. ఇటీవలే జరిగిన ఐఫా 2025 అవార్డుల్లో కార్తీక్ ఆర్యన్ కు భూల్ భులాయ్యా 3 పెర్ఫార్మన్స్ కు గాను అవార్డు దక్కింది. ఈ సందర్భంగా అతని తల్లిని నిర్మాత కరణ్ జోహార్ ఒక సరదా ప్రశ్న అడిగాడు. మీకు కాబోయే కోడలు ఎలా ఉండాలని కోరుకుంటున్నారని. దానికావిడ బదులు చెబుతూ ఇంట్లో డాక్టర్ ని డిమాండ్ చేస్తున్నారని చెప్పడంతో అందరూ ఆశ్చర్యపోయారు. శ్రీలీలకు దీనికి కనెక్షన్ ఏంటో చూద్దాం. టాలీవుడ్ టాప్ కుర్చీ పోటీలో ఉన్న శ్రీలీల హిందీ డెబ్యూ కార్తీక్ ఆర్యన్ తో జరుగుతున్న సంగతి తెలిసిందే. తను ఎంబిబిఎస్ చేస్తున్నది కూడా ఓపెన్ సీక్రెట్. ఈ పరీక్షల కోసమే గుంటూరు కారం తర్వాత పెద్ద బ్రేక్ తీసుకుంది. ఇంకేముంది కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ కోరుకుంటున్నది శ్రీలీలనేని కొన్నిమీడియా కథనాలు వండి వడ్డించేశాయి. ఈ డౌట్ కరణ్ స్టేజి మీదే తీర్చాడు. నువ్వు నటిస్తోంది డాక్టర్ తోనే కదా అంటే దానికి కార్తీక్ ఆర్యన్ సమాధానమిస్తూ వాళ్ళు అడుగుతున్నది పనిచేసే ఆసుపత్రి వైద్యురాలినని, సినిమాల్లో నటించే డాక్టర్ కాదని క్లారిటీ ఇవ్వడంతో సందేహాలు తీరిపోయాయి. ఆ వేడుకకు సంబంధించిన వీడియో పూర్తిగా చూస్తే తప్ప ఈ క్లారిటీ రాదు. అఫీషియల్ గా ఇంకా స్ట్రీమింగ్ మొదలవ్వని ఐఫా 2025 ఈవెంట్ లో చాలా విశేషాలు జరిగాయి. షారుఖ్ ఖాన్, మాధురి దీక్షిత్ కలిసి దిల్ తో పాగల్ హైకు పాతికేళ్ల క్రితంలాగే అదిరిపోయే లైవ్ డాన్స్ చేయడం వాటిలో ఒకటి.

## కిరణ్ అబ్బవరం నిలబెట్టుకుంటాడా?

గత ఏడాది దీపావళికి 'క' మూవీతో పెద్ద హిట్ కొట్టాడు కిరణ్ అబ్బవరం. వరుస డిజాస్టర్లతో అల్లాడుతున్న అతడికి ఈ సినిమా గొప్ప ఉపశమనాన్ని అందించింది. కిరణ్ మీద ప్రేక్షకులకు మళ్లీ గురి కుదిరేలా చేసిన సినిమా అది. ఇప్పుడు ఈ యంగ్ హీరో కొత్త సినిమా 'దిల్ రుబా' విడుదలకు సిద్ధమైంది. ఈ శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నిజానికి 'క' కంటే ముందే సెట్స్ మీదికి వెళ్లిన సినిమా.. దిల్ రుబా. కానీ మధ్యలో 'క' కథ వినడం, అది తన కెరీర్‌కు గేమ్ చేంజర్ అవుతుందని కిరణ్ నమ్మడం.. 'దిల్ రుబా'ను కాస్త హోల్డ్‌లో పెట్టి ఈ సినిమాను ముందుకు తీసుకెళ్లడం.. అది రిలీజై కిరణ్ నమ్మకాన్ని నిలబెట్టడం జరిగాయి. ఈ సక్సెస్ ఊపులో 'దిల్ రుబా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడు కిరణ్. 'క' వల్ల 'దిల్ రుబా'కు బజ్ ఏర్పడింది. బిజినెస్ కూడా బాగానే జరిగింది. 'క' కంటే ముందు ఇది రిలీజైతే మాత్రం ఈ పరిస్థితి ఉండేది కాదు. ఈ సినిమా ప్రోమోలు చూస్తూ సూపర్ అనేలా లేవు.

అదే సమయంలో తీసిపడేసే సినిమాలానూ కనిపించడం లేదు. హీరోకు యాంగర్ మేనేజ్మెంట్ ఇష్యూస్ ఉండడం.. ఇగోకు వెళ్లి ప్రేమను ఇబ్బందుల్లో పడేసుకోవడం తరహా కథలు తెలుగులో కొత్తేమీ కాదు. 'అర్జున్ రెడ్డి' సహా పలు చిత్రాలు ఈ లైన్లోనే తెరకెక్కాయి.

## బాలీవుడ్ పతనానికి కారణం చెప్పిన ఆమిర్

ఒకప్పుడు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో బాలీవుడ్ చిత్రాల రేంజే వేరుగా ఉండేది. వాటి బడ్జెట్లు, బిజినెస్, వసూళ్లు అన్నీ కూడా మిగతా ఇండస్ట్రీల చిత్రాలు అందుకోలేని స్థాయిలో ఉండేవి. సౌత్ సినిమాలను నార్త్ వాళ్లు చాలా తక్కువగా చూసేవాళ్లు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. దక్షిణాది సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అదరగొడుతున్నాయి. బాలీవుడ్ చిత్రాలేమో తేలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక వేడుకలో లెజెండరీ రైటర్ జావెద్ అక్తర్.. ఆమిర్ ఖాన్‌కు ఒక ఆసక్తికర ప్రశ్న వేశారు. ముక్కూ మొహం తెలియని దక్షిణాది హీరోల సినిమాలు ఉత్తరాదిన వందల కోట్ల వసూళ్లు రాబడుతున్నాయని.. అదే సమయంలో బాలీవుడ్ చిత్రాలు వెనుకబడుతున్నాయని.. దీనికి కారణం ఏంటని ఆమిర్‌ను జావెద్ ప్రశ్నించారు. దీనికి ఆమిర్ సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. ఏ సినిమా ఎక్కడిది అనేది పెద్ద విషయం కాదని ఆమిర్ అన్నాడు. దక్షిణాది, ఉత్తరాది అనే తేడాలు అనవసరమని ఆమిర్ అభిప్రాయపడ్డాడు. ఓటీటీలే బాలీవుడ్ వెనుకబడడానికి ప్రధాన కారణం అన్నట్లుగా ఆమిర్ మాట్లాడాడు. "దయచేసి థియేటర్‌కు వచ్చి మా సినిమా చూడండి అని అభ్యర్థిస్తాం.

## ప్రశాంత్ నీల్ దొరకడం సులభం కాదు

సలార్ తర్వాత బాగా గ్యాప్ తీసుకుని దర్శకుడు ప్రశాంత్ నీల్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తో చేస్తున్న ప్యాన్ ఇండియా మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైన సంగతి తెలిసిందే. 2025 దీనికే అంకితం కానుంది. ఎలాంటి అవాంతరాలు, అనూహ్య పరిస్థితులు తలెత్తకపోతే 2026 సంక్రాంతి బరిలో విడుదల చేయడం ఖాయమే. అయితే దీని తర్వాత నీల్ ఎవరితో సినిమా చేస్తాడనే దాని మీద రకరకాల ఊహాగానాలు రేగుతున్న నేపథ్యంలో ప్రాక్టికల్ కోణంలో ఆలోచిస్తే ఎందుకు సులభంగా దొరకడో అర్థమవుతుంది. తారక్ సినిమా అయిపోగానే ప్రశాంత్ నీల్ ఫోకస్ సలార్ పార్ట్ 2 శౌర్యంగ పర్వం వైపు వెళ్ళిపోతుంది. దానికో ఏడాదిన్నర వేసుకుంటే రిలీజ్ నాటికి 2027 వస్తుంది. ఆ తర్వాత కెజిఎఫ్ 3 తెరకెక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. యష్ టాక్సిక్ తర్వాత ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. అసలు కథలు కూడా వినడం లేదట. కేవలం నీల్ కోసమే వెయిట్ చేయాలని నిర్ణయించుకున్నట్టు బెంగళూరు టాక్.

# గోరుచిక్కుడు దాచుకున్న ప్రయోజనాలు ఏంటో తెలుసా..?



మనం రోజూ తినే కాయగూరల్లో పోషకాలు కలిగిన వాటిలో గోరుచిక్కుడు కూడా ఒకటి.. గోరుచిక్కుడు తినడానికి రుచికరంగా ఉండడమే కాకుండా, శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూరుస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ గోరుచిక్కుడు తినడం వల్ల మనకు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.. మెదడు పనితీరును మెరుగుపరిచేలా చేస్తుంది. ఇందులో ఉండే హైపో గ్లైసీమిక్ లక్షణాలు నరాల పనితీరును సమర్థవంతంగా ఉంచడంలో సహాయపడతాయి. తద్వారా నరాల తిమ్మిర్లు, వాపులు, నొప్పులు వంటివి రాకుండా కాపాడుకోవచ్చు. అంతేకాకుండా వీటిలో ఫైబర్ అధికంగా ఉ ండడం వల్ల మలబద్ధకం లాంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇక జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపులో దాగి ఉన్న టాక్సిన్లను బయటకు పంపడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది ఈ గోరు చిక్కుడు..

ఇందులో ఉండే అధిక శాతం ఐరన్ హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచుతుంది. రక్తసరఫరాకు ఉపయోగపడి, రక్తం ఆక్సిజన్ ను మోసే సామర్థ్యాన్ని ఉత్తేజపరుస్తుంది. ఫలితంగా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అంతేకాకుండా గర్భవతుల ఆరోగ్యానికి ఎంతో మేలు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఐరన్, క్యాల్షియం గర్భిణీ స్త్రీలకు కావలసిన పోషకాలను అందిస్తుంది. ఇందులో ఉండే ఫోలిక్ ఆమ్లం పిండం అనేక జనన లోపాల నుండి అలాగే గర్భధారణ సంబంధిత ఆరోగ్య సమస్యల నుండి నిరోధిస్తుంది. వీటిలో ఉండే విటమిన్ కె ఎముకలకు మంచిది. అలాగే పిండం అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. రక్తపోటును తగ్గించడంలో మొదటి పాత్ర వహిస్తుంది. ఇందులో ఉండే హైపో గ్లైసీమిక్,హైపోలిపిడమిక్ ల కారణంగా రక్తపోటుతో బాధపడుతున్నవారికి మంచి ఉపశమనం కలుగుతుంది అలాగే రక్తపోటు, హార్ట్ ఎటాక్ వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. వీటిలో ఉండే కాల్షియం ఎముకల ఆరోగ్యానికి ఉ పయోగపడుతుంది. అంతేకాకుండా దయాబెటిస్ తో బాధపడుతున్న వారు ఈ గోరుచిక్కుడు కాయ తినడం వల్ల మంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా షుగర్ కంట్రోల్ లో ఉంటుంది..

# వేపాకు టీలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు..!



మనము తాగే టీ లు అనేక రకాలుగా ఉన్నాయి. సాధారణంగా తీయగా ఉండే టీలు తాగడానికి చాలా మంది ఇష్టపడతారు. కానీ వేపాకుతో చేసిన టీ మాత్రం చేదుగా ఉంటుంది. చేదుగా ఉందని తాగడానికి ఇష్టపడరు. కానీ వేపాకు తో చేసిన టీ తాగడం వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. వేపాకు టీలో పోషకాలు పుష్కలంగా ఉ ంటాయి. రక్త హీనతతో బాధపడే వారికి వేపాకు టి మంచి ఔషధంలా పనిచేస్తుంది. అంతేకాకుండా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. అది ఎలానో ఇప్పుడు మనం చూద్దాం... వేపాకు టీ తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా ల నుంచి వచ్చే జబ్బుల నుండి బయటపడవచ్చు. అందుకే వేపాకు టీ తీసుకోవడం చాలా మంచిది.

వేపాకు టీ తీసుకోవడం వల్ల జుట్టు, చర్మ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. 10 వేపాకులను,బెల్లం కలిపి నీటిలో వేసి బాగా మరగనివ్వాలి. గోరువెచ్చగా ఉ న్నప్పుడు నీటిని తాగడం వల్ల అనారోగ్యాలు రాకుండా ఉ ంటాయి.వేపాకుతో చేసిన టీ చాలా చేదుగా ఉంటుంది. అయినా ఈ టీ తాగడం వల్ల షుగర్ లెవెల్స్ అదుపులో ఉ ంటాయి. అందుకే సుగర్ వ్యాధి ఉన్నవాళ్లు వేపాకు టీ తాగడం చాలా మంచిది.

వేప నూనెను మొటిమలను పోగొట్టడానికి వాడుకోవచ్చు. మొటిమలు ఉన్నా ముఖానికి వేప నూనె అప్లై చేయడం వల్ల మొటిమలు తగ్గిపోతాయి.వేపాకులను తీసుకొని మెత్తగా దంచి దాని నుంచి రసం తీసుకోవాలి. ఈ రసాన్ని తలకు పట్టించుకోవడం వల్ల చుండ్రు సమస్య తగ్గుతుంది. అలాగే వెంట్రుకలు ఆరోగ్యంగా పెరుగుతాయి. చర్మం ఎర్రబడటం, ఇంకా అనేక సమస్యలు ఉన్న వాళ్ళు వేప నూనె తీసుకొని చర్మంపై రాసుకోవడం వల్ల ఈ సమస్యలు తొందరగా తగ్గుతాయి

# నోరు దుర్వాసన వస్తోందా.. స్పటిక బెల్లంతో మాయం...



చాలామందికి నోరు ఎంత శుభ్రం చేసుకున్న దుర్వాసన వస్తూ ఉంటుంది. నోరు దుర్వాసన పోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా వాసన మాత్రం పోకుండా ఉంటుంది. అలాంటివాళ్లు స్పటిక బెల్లం తో నోటి దుర్వాసన పోగొట్టుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం...రోజు భోజనం చేసిన తర్వాత నోటిలో ఒక ముక్క స్పటిక బెల్లం పెట్టుకోవడం వల్ల దుర్వాసన తగ్గుతుంది. అంతేకాకుండా నోరు ఫ్రెష్ గా ఉండడమే కాకుండా, శ్వాస తాజాగా ఉంటుంది.జ్వరం వచ్చినప్పుడు గొంతు నొప్పి, దగ్గు వస్తూ ఉంటాయి. ఈ సమయంలో కొంచెం స్పటిక బెల్లం తీసుకొని చప్పరించడం వల్ల తొందరగా దగ్గు తగ్గుతుంది.

వాతావరణ మార్పుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఇందులో ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి వస్తాయి. గొంతు నొప్పిని నివారించుకోవడానికి కొద్దిగా స్పటిక బెల్లం, కొద్దిగా మిరియాల పొడి, నెయ్యిలో కలిపి తీసుకోవడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది.స్పటిక బెల్లం, సోంపు గింజల తో కలిపి తీసుకోవడం వల్ల తిన్న ఆహారం బాగా అరుగుతుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనని కూడా అరికడుతుంది. భోజనం చేసిన తరువాత కొద్దిగా స్పటిక బెల్లం వేసుకోవడం వల్ల తక్షణ శక్తి వస్తుంది. అంతేకాకుండా మనసు ప్రశాంతంగా ఉంటుంది. అలాగే బద్దకంగా ఉన్నప్పుడు కొద్దిగా స్పటిక బెల్లం తీసుకోవడం వల్ల బద్ధకం లేకుండా పోతుంది. స్పటిక బెల్లాన్ని కొంత గింజలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన మంచి ఎనర్జీని ఇస్తుందని ఆరోగ్య నిపుణులు చేస్తున్నారు

# గోధుమ రవ్వ తో చేసిన ఆహారాలు తినడం వల్ల

### కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా...?



గోధుమ పిండితో తయారుచేసిన ఆహార పదార్థాలను మనము తింటాం అని మనకు తెలుసు. కానీ గోధుమ రవ్వతో చేసే ఆహారాలు తినడం వల్ల కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాకుండా బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే గోధుమ రవ్వ లో తక్కువ కేలరీలు ఉంటాయి. పోషకాలు కూడా అధికంగా ఉంటాయి. అందుకే గోధుమ రవ్వ ను ఆహారాల్లో ఇంకా చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఆ ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...

గోధుమ రవ్వ తో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల చాలా సేపు ఆకలి వేయదు. స్నాక్స్ బదులు రవ్వతో చేసిన పదార్థాలు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. క్రమంగా బరువు కూడా తగ్గుతారు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా జరగడానికి చేసిన ఆహార పదార్థాలు బాగా ఉ పయోగపడతాయి. ఎందుకంటే గోధుమ రవ్వ లో ఫైబర్ అధికంగా ఉ ంటుంది. అంతేకాకుండా శరీరంలోని అన్ని అవయవాలను ఆరోగ్యంగా ఉంచటానికి సహాయపడుతుంది.

గోధుమ రవ్వతో చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల తీసుకున్న ఆహార పదార్థాలను చెక్కరగా మారకుండా చేయడమే కాకుండా బ్లడ్ షుగర్ లెవెల్స్ ని అదుపు చేస్తుంది. అందుకే తగ్గాలి అనుకునే వాళ్ళు గోధుమ రవ్వ ను ఉపయోగించడం చాలా మంచిది. గోధుమ రవ్వతో చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా జరిగి త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో తక్కువ తింటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉ ంది. గోధుమ రవ్వలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే గోధుమ రవ్వ ను తీసుకోవడం వల్ల బరువు తేలికగా తగ్గుతారు. దీంతోపాటు ఆరోగ్యం బాగుంటుంది.

# ఆహారం కల్తీ చేసే వాళ్లకు జీవిత ఖైదు విధించిన చట్టం.?



దేశంలో మనం ఎక్కడికి వెళ్ళినా ఏమి తిన్నా ఆహారం కల్తీ ఉన్నదా లేఖ మంచిదా అని అడిగితె ఏమి సమాధానం చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే దేశంలో ఆ తినే ఆహారాన్ని కలిసి చేసే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. లాభాలనే లక్ష్యంగా చేసుకొని కొంతమంది వ్యాపారులు ఈ తరహా మోసాలు చేస్తున్నారు. కల్తీ ఆహారాలను తినడం వల్ల కొందరు ఆరోగ్య సమస్యల బారిన పడుతుంటే మరికొంతమంది ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. కొంతమందికి కల్తీ చేయడం వ్యాపారం గా మారడంతో మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆహారం కల్తీ చేసేవారికి జీవిత ఖైదు విధించేలా మార్పులు చేసింది. మధ్యప్రదేశ్లో హోంశాఖ మంత్రి నరోత్తమ్ మిశ్రా నిన్న మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. కేబినెట్ ఆహారంకల్తీ చేసే వాళ్లకు జీవితఖైదు విధించిన చట్టాలలో మార్పు చేసిందని గతంలో దీనికి శిక్ష మూడేళ్లుగా ఉంది. కానీ ఇప్పుడు దానినే 14 సంవత్సరాలకు పొందుతున్నామని వెల్లడించారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

అదే సమయంలో మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్లో కానీ హోటల్స్ లో కానీ ఎక్స్పైరీ డేట్ అయిన వస్తువులను అమ్మ కూడదని, అలా అమ్మే వాళ్లకు శిక్షలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలపాలని రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారం కల్తీని క్షమించకూడదు అని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై కల్తీ ఆహారం తీవ్ర ప్రభావం చూపుతుందని రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ వెల్లడించారు. ఇతర రాష్ట్రాలు సైతం కల్తీ ఆహారం విషయంలో మధ్యప్రదేశ్ తరహాలో నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని ప్రజల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అబ్బాయి పుడితేనే కుటుంబం సంపూర్ణమవుతుందా?

సృష్టికి మూలంగా 'అమ్మ'ను కొలుస్తాం, ఇంటికి మహాలక్ష్మిగా 'అమ్మాయి'ని భావిస్తాం. ఏ పండుగొచ్చినా, ఇంట్లో ఏ పూజా కార్యక్రమమైనా ఇంటి ఆడబిడ్డతోనే హారతి పట్టిస్తాం. కానీ ఇప్పటికీ పురిట్లోనే 'ఆడపిల్ల'ల గొంతు నులుముతున్న సంఘటనలెన్నో. 'పాపాయి' పుడితే.. కోడల్ని ఇంటికి రానివ్వని ఉదంతాలు ఎన్నో. తొలి కాన్పులో 'అమ్మాయి' పుట్టిందంటే ఆనందపడే కుటుంబాలు, తల్లిదండ్రులను వేళ్ల మీద లెక్కించవచ్చంటే అతిశయోక్తి కాదేమో. అయితే అబ్బాయిలు తమ వంశాన్ని నిలబెడతారని భావించే ప్రతీ ఒక్క కుటుంబం, ఆ వంశాన్ని నిలబెట్టడానికి కారణం మరో ఇంటి ఆడబిడ్డలే అని గుర్తించాలి. ఈ క్రమంలో ఇప్పటికి కూడా 'కుమారుడు' పుడితేనే.. కుటుంబానికి ప్రతిష్ఠగా భావించే వారికి ఇండియన్ టెలివిజన్ నటి తీజయ్ సిద్ధు తన లేఖతో కౌంటర్ ఇచ్చింది. కెనడా నటి, టెలివిజన్ హోస్ట్, రేడియో పర్సనాలిటీ అయిన తీజయ్ సిద్ధు.. పంజాబీ సినిమాలు, ఇండియా టెలివిజన్ షోలతో భారతీయులకు చేరువైంది. ఈమె ఇండియన్ ఫిల్మ్, టెలివిజన్ ఆర్టిస్ట్, ప్రొడ్యూసర్, డిజైనర్ కరణ్‌వీర్ బొహ్రాను 2006లో వివాహం చేసుకుంది. అతడిని మనోజ్ బొహ్రా అని కూడా పిలుస్తారు. ఈ సెలబ్రిటీ కపుల్స్‌కు ఇప్పటికే ట్విన్ డాటర్స్ వియన్నా, రాయ బెల్లా ఉండగా, డిసెంబర్‌లో వారి ఇంట్లో మరో ఏంజెల్ అడుగుపెట్టింది. ఆ చిన్నారి జన్మించి రెండు నెలలు గడిచిన సందర్భంగా, తమ అభిమానులకు తమ కూతురు 'గియా వెనెస్సా స్నో' ను పరిచయం చేస్తూ ఓ వీడియోను పంచుకున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నా, తీజయ్‌కు తెలిసిన ఓ వ్యక్తికి కూడా ఇటీవలే కొడుకు పుట్టాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తనకు కంగ్రాట్స్ చెప్పిన తీజయ్.. అక్కడ కనిపించిన కొన్ని కామెంట్స్ చూసి బాధపడుతూ, ఇప్పటికీ చాలా మంది కొడుకు మత్తులోనే ఉన్నారని, కొడుకు పుడితేనే కుటుంబం సంపూర్ణమవుతుందని భావిస్తున్నారని, ఇది కరెక్ట్ కాదని చెబుతూ ఓ లేఖను పంచుకుంది. 'ఫిబ్రవరి 15 ఈ రోజు ఫ్యామిలీ డే. అయితే యాజ్ యూజ్‌వల్.. ఎప్పటిలాగే నా పోస్ట్ ఆలస్యంగా పోస్ట్ చేస్తున్నాను! వాస్తవంగా నేను మీతో ఈ విషయాన్ని పంచుకోవాలనుకుంటున్నాను. ఇటీవల, నాకు తెలిసిన ఓ వ్యక్తికి ఒక అబ్బాయి పుట్టాడు(వారికి అప్పటికే ఒక అమ్మాయి ఉంది). నాకు తెలిసిన మరొకరు.. 'అభినందనలు, ఇప్పుడు మీ కుటుంబం పూర్తయింది!' అని వ్యాఖ్యానించారు. ఆ కామెంట్ నాకు కొద్దిగా నిరాశ కలిగించింది. అబ్బాయి పుట్టినప్పుడు మాత్రమే కుటుంబం 'పూర్తి' అవుతుందా? ఆ వ్యక్తికి మరో అమ్మాయి పుట్టిందని అనుకుందాం. దీని అర్థం వారి కుటుంబం 'అసంపూర్ణంగా ఉన్నట్లా? ఒక్క బిడ్డను కలిగి ఉ న్నా అది అదృష్టమే. ఆ తర్వాత మీకు ఎంత మంది పుట్టారు, వారి జెండర్ ఏంటి? అనే అంశాలు మీ 'పరిపూర్ణతను' నిర్ణయించకూడదు. ఆ వ్యాఖ్య అంత అఫెన్సివ్ కాదని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. కానీ యంగర్ జనరేషన్, సోషల్ మీడియాలో పంచుకునే ఆలోచనల పట్ల మరింత బాధ్యత వహించాలి. అందరూ కలిసి ఉంటేనే కుటుంబం, లెట్స్ సెలబ్రేట్ ఫ్యామిలీ. నా వరకు నా కుటుంబ ఆనందమే నన్ను కంప్లీట్ చేస్తుంది' అని తీజయ్ లేఖలో పేర్కొంది. ఈ తరం వ్యక్తులు కూడా అమ్మాయి, అబ్బాయిల మధ్య వివక్ష చూపడం విచారకరం. ఉత్తమ సమాజానికి అమ్మాయిలు, అబ్బాయిలు రెండు కళ్లలాంటి వాళ్లని అందరూ గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రాణాయామం చేస్తే ఏం జరుగుతుందో తెలుసా..?

మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే పోషకాలు కలిగిన ఆహారం మాత్రం తీసుకుంటే సరిపోదు. మనం ఆరోగ్యంగా జీవించడానికి ఆక్సిజన్ కూడా అంతే అవసరం. ప్రస్తుతం మనం గడుపుతున్న జీవనశైలిలో, మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ఎక్కడా దొరకడం లేదు. ప్రస్తుతం కొన్ని అగ్రజ దేశాలు ఆక్సిజన్ ని కూడా అమ్ముతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇలాంటి ఆక్సిజన్ ముందుగా మనం శరీరంలో అన్ని భాగాలకు అందేలా చూడాలి. మనం మామూలుగా పీల్చే శ్వాస ద్వారా వెళ్లే ఆక్సిజన్,శరీరంలో అన్ని భాగాలకు అందుతుందో?లేదో? కూడా తెలియని పరిస్థితిలో వుంటున్నారు చాలామంది.

అయితే ఇప్పుడు చెప్పబోయే కొన్ని వ్యాయామాల ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను చక్కగా అందించగలం.. అయితే వ్యాయామాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సాధారణంగా సగటు వ్యక్తి 500 మిల్లీ లీటర్ల గాలిని మాత్రమే తీసుకోగలుగుతారు. కానీ మన ఊపిరితిత్తులకు దాదాపు రెండున్నర లీటర్ల గాలిని తీసుకోగలిగే అవకాశం ఉంటుంది. మనం కనుక సంకల్పించి,పూర్తిగా గాలిని తీసుకుంటే, మొత్తం ఐదు లీటర్ల గాలిని పీల్చ వచ్చని డాక్టర్లు చెబుతున్నారు. శ్వాస క్రియ ద్వారా మనం పీల్చే గాలి పరిమాణం పెరిగితే, జీవకణాలకు ఆక్సిజన్ ఎక్కువగా అందుతుంది. జీవ కణాలు శక్తివంతంగా తయారయ్యాయి అంటే మనం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అర్థం.

ప్రాణాయామంతో పాటు శరీర కండరాలు కూడా బాగా బిగించడం,వదలడం చేయడం ద్వారా శక్తివంతం చేయవచ్చు. ప్రాణాయామం చేసినప్పుడు శరీర భాగాలను ముఖ్యంగా ఉదర భాగాన్ని పైకి,కిందకి కదిలిస్తూ ఉంటే శక్తిని పొంది ఆరోగ్యంగా ఉండవచ్చు. అయితే ఈ ప్రాణాయామం చేసేటప్పుడు మనం కొన్ని ఆరోగ్య నియమాలను పాటించాల్సి ఉంటుంది. ప్రాణాయామం చేసేటపుడు ఉదయం పూట చేస్తే మరింత ప్రయోజనం చేకూరుతుంది. గ్రౌండ్ లో, పార్కుల్లో, తలుపులు తెరిచి ఉన్న ప్రదేశంలో కూర్చొని ప్రాణాయామం చేయాలి. కానీ గాలి విపరీతంగా వీచే ప్రదేశాలలో ప్రాణాయామం చేయకూడదు. మురికిగా,దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.

అలాగే పొట్ట నిండుగా, మన చుట్టూ సిగరెట్, బీడీ పొగలు వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు. ఏదైనా తిన్న వెంటనే కూడా ప్రాణాయామాలు చేయకూడదు. సరైన పద్ధతిలో ఈ ప్రాణాయామాన్ని పాటించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇప్పుడు చూద్దాం.. ప్రాణాయామం చేయడం వల్ల ఊపిరితిత్తుల పనితీరు పెరిగి, శ్వాస సంబంధిత రోగాలను నయం చేసుకోవచ్చు. ఆస్తమా ఉన్నవారు కూడా ప్రాణాయామం చేయడం వల్ల త్వరగా ఉపశమనం కలుగుతుంది. ప్రాణాయామం వల్ల బరువు కూడా తగ్గుతారు.

ప్రాణాయామం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు శుభ్రపడి,మలినాలను బయటకు నెట్టి వేస్తాయి. శరీర అవయవాలను శుభ్రపరచడంలో ఎన్నో పద్ధతులు ఉన్నప్పటికీ, అందులో ప్రాణాయామం ఎంతగానో ఉ పయోగపడుతుంది.డిప్రెషన్ కు గురి అయినప్పుడు, బాగా ఒత్తిడి పెరిగినప్పుడు ఈ ప్రాణాయామం కీలకపాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా వ్యాధినిరోధకతను పెంపొందించుకోవచ్చు.

# మీ ఫ్యామిలీతో గడపటం వల్ల ఏం జరుగుతుందో తెలుసా..?

ప్రస్తుతం ఉన్న ఈ పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ వారి జీవితంలో ఎంతో బిజీగా ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఎంతో బిజీగా గడపటం వల్ల వారి కుటుంబ సభ్యులతో, కన్న బిడ్డలతో గడపడానికి సమయం లేకుండా పోయింది. దీంతో ఎంతో మంది తల్లిదండ్రులు పిల్లల ప్రేమలను కోల్పోతున్నారు. అదే విధంగా పిల్లలు కూడా తమ తల్లిదండ్రుల ప్రేమను నోచుకోలేక పోతున్నారు. ఈ విధంగా ఎవరి జీవితంలో వారు బిజీగా ఉండటం వల్ల పిల్లలు మానసికంగా ఎంతో కృంగి పోవడమేకాకుండా వెనుకబడి పోతారని చెప్పవచ్చు. అయితేరోజు కొంత సమయం పాటు మన కుటుంబంతో గడపడానికి కేటాయిస్తే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. మన కుటుంబంతో గడపడం వల్ల ఏం జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం.... ప్రతిరోజు కేవలం కొంత సమయం మన కుటుంబంతో గడపటం వల్ల ఎన్నో కొత్త విషయాలను నేర్చుకోవడానికి వీలవుతుంది. అదేవిధంగా కొన్ని విషయాలు మన పిల్లలకు నేర్పించే అవకాశం ఉంటుంది. సాధారణంగా చిన్నపిల్లలకు ఎన్నో సందేహాలు వస్తుంటాయి. అయితే మనం చిరాకు పడకుండా వాటికి సమాధానాలు చెప్పటం వల్ల వాటిపై అవగాహన ఏర్పడుతుంది. అదేవిధంగా మన పూర్వీకులు ఎన్నో పద్ధతిలను, ఆచారాలను మనకు నేర్పించారు. వాటిని మనం చెప్పడం కన్నా ఇంట్లో ఉన్న సమయంలో వాటిని పాటించడం వల్ల ఆ విషయాలను మన పిల్లలు కూడా నేర్చుకుంటారు. కుటుంబంతో కొంత సమయం కేటాయించడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య ఎంతో ప్రేమ, ఆప్యాయతలు పెరుగి వారి బంధం బలపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో మరింత శ్రద్ధ తీసుకుని వారితో ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి. ఈ విధంగా చేయడం వల్ల పిల్లలు ఎంతో సంతోషంతో ఉండి ప్రతి విషయం నేర్చుకోవడమే కాకుండా మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.